## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:306 | ఆదివారం జూన్ 07, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

## పశ్చిమాసియా యుద్ధం వేళ..
# మోదీ కీలక భేటీ



పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీకి అధ్యక్షత వహించారు. శనివారం పీఎం-ఆర్థిక సలహా మండలితో సమావేశయ్యారు. యుద్ధం ముగింపుపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో యుద్ధ ప్రభావాన్ని తగ్గించే చర్యలపై చర్చించినట్లు సమాచారం. ఆర్థికవృద్ధిని బలోపేతం చేయడం, బయటి నుంచి వచ్చే ఒడుదొడుకులను తట్టుకునే సామర్థ్యాన్ని పెంచడం, వ్యాపారాలకు మరింత అనువైన వాతావరణాన్ని కల్పించేలా సంస్కరణలు వేగవంతం చేయడం వంటి అంశాలపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది.

## అన్నామలైకు తోడుగా..
## ఒక్క రోజులోనే 14లక్షల మంది..!



తమిళనాడు రాష్ట్ర భాజపా మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై (ూఅఋఋశ్రీఖఱ) పార్టీకి రాజీనామా చేసిన 24గంటల్లోనే 14లక్షలకు పైగా ప్రజలు ఆయనతో చేరారు. తాను చేపట్టే 'వుయ్ ద లీడర్స్' ఉద్యమంలో చేరాలని కోరుతూ అన్నామలై ఆన్‌లైన్ లింక్ (ఔవ ఎష్ట్రవ ాఋఎవతీం)ను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయడంతో పెద్దఎత్తున స్పందన వస్తోంది. శుక్రవారం నుంచి శనివారం సాయంత్రానికి 14లక్షలకు పైగా ప్రజలు అందులో చేరారు. ఇంకా సభ్యత్వాలు కొనసాగుతున్నాయి. ఇదే పేరుతో ఆయన 2020లోనే స్వచ్ఛంద సంస్థను స్థాపించారు.
శుక్రవారం అన్నామలై మాట్లాడుతూ.. నైతిక రాజకీయాల కోసం ఏపీజే అబ్దుల్ కలాం కేంద్రాన్ని కోయంబత్తూర్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలో కొత్త పార్టీ పెట్టనున్నట్లు ప్రకటించారు. పేజి 2లో ▶

## అష్టదరిద్రులు అడ్డంపడ్డా
# అభివృద్ధి ఆగదు




- ఎవరెంత ఏడ్చినా.. ఆర్ఆర్ఆర్ నిర్మిస్తాం
- వ్యవసాయాన్ని పండగ చేయడమే మా లక్ష్యం
- వరి వేస్తే ఉరి అనే రోజులు పోయాయి
- కాళేశ్వరం లేకున్నా లక్ష టన్నుల ధాన్యం పండింది
- ఇంతకాలం ఎక్కడ నీళ్లున్నా కాళేశ్వరం అంటూ ప్రచారం
- ధాన్యం కొనకుంటే మోడీ సంగతి తేలుస్తాం
- అభివృద్ధి నిరోధకంగా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు
- కోహెడ పండ్ల మార్కెట్‌కు శంకుస్థాపనలో సిఎం రేవంత్ రెడ్డి

రంగారెడ్డి జిల్లాలోని కోహెడలో నిర్మించనున్న సమీకృత పండ్ల మార్కెట్ మనకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. స్థానికంగా పండ్ల మార్కెట్‌తో పాటు ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కాంప్లెక్స్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. నగరంలోని పండ్ల మార్కెట్‌ను కోహెడకు తరలించినప్పుడు తాత్కాలిక టెంట్లు వేశారు. గాలివాన వచ్చినప్పుడు రైతులకు గాయాలయ్యాయి. ఇంటిగ్రేటెడ్ పండ్ల మార్కెట్ నిర్మిస్తానని నాడు ఎంపీగా ఉన్నప్పుడు హామీ ఇచ్చాను. పండ్లు, కూరగాయలు అన్నీ లభించేలా ఈ మార్కెట్‌ను నిర్మిస్తున్నాం అన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. తాగేందుకు నీళ్లు ఉండవు.. కూర్చునేందుకు స్థలం ఉండదు. అందుకే అన్ని వసతులతో కూడిన ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మిస్తున్నాం. అంతర్జాతీయ సదుపాయాలు కల్పించుకుంటేనే.. మనది అంతర్జాతీయ నగరం అవుతుంది. ఎవరెంత ఏడ్చినా.. ఆర్ఆర్ఆర్ ఆగదు. అభివృద్ధి కూడా ఆగదు. వ్యవసాయం దండగ కాదు.. పండగ అని నిరూపిస్తున్నాం. కాళేశ్వరం కూలేశ్వరం అయినా.. దేశంలోనే అత్యధిక వరి పండిస్తున్నాం. వరి వేస్తే.. ఉరే అని చెప్పిన రోజులు కావు ఇవి. వరి రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నాం అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2లో

## వేల ఫోన్లు ట్యాప్ చేశారు.. ప్రైవేటు సంభాషణలు విన్నారు: ఎంపీ చామల

- ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఎదుట ఎంపీ చామల హాజరు
- 2023లో తన ఫోన్ ట్యాప్ అయిందని వెల్లడి
- వేల ఫోన్లు ట్యాప్ చేసి సంభాషణలు విన్నారని ఆరోపణ
- హరీశ్‌రావు ఫోన్ కూడా ట్యాప్ అయిందని వ్యాఖ్య
- అధికార దుర్వినియోగంపై కేసీఆర్‌పై విమర్శలు



## మన్యం జిల్లా పెదపెంకిలో అభివృద్ధి పనులపై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష



- పెదపెంకిలో పవన్ సమీక్ష
- ఫైలేరియా కేసులపై దృష్టి
- ఆక్రమణలు తొలగింపు
- మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం
- జూన్ 24న ప్రారంభోత్సవం

అమరావతి: పార్వతీపురం మన్యం జిల్లా పెదపెంకి గ్రామంలో అభివృద్ధి పనులపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. పెదపెంకి గ్రామంలో వందకు పైగా ఫైలేరియా కేసులు నమోదవటం, తరచూ ప్రజలు ప్రమాదకర జ్వరాల భారిన పడుతుండటంతో పవన్ అక్కడి సమస్యలపై దృష్టి పెట్టారు. గ్రామంలో పారిశుద్ధ్యం సరిగా లేకపోవటమే అన్ని సమస్యలకు మూలమని అధికారులు గుర్తించారు. గ్రామంలో మురుగునీరు వెళ్లే మార్గాలు సరిగా లేకపోవటంతోపాటు, కొన్నిచోట్ల కాలువలు అక్రమణలకు గురయ్యాయి. అక్కడి ప్రజలతో మాట్లాడి అక్రమణలు తొలగించి గ్రామంలో మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మిస్తున్నట్లు అధికారులు పవన్‌కు వివరించారు.
గ్రామస్థుల నుంచి మొదట్లో ప్రతిఘటన ఎదురైనా... వారిని ఎలాగోలా ఒప్పించి అక్రమణలు తొలగించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. సామాజిక సమస్యలు ఉన్నప్పటికీ.. వాటిని అధిగమించి పనులు ముందుకు తీసుకెళ్లిన జిల్లా పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఈనెల 24న పెదపెంకి గ్రామానికి వచ్చి మ్యాజిక్ డ్రెయిన్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తానని తెలిపారు.

## రాయలసీమ జిల్లాలను తాకిన నైరుతి రుతుపవనాలు



విశాఖపట్నం: ఉక్కపోత, ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలకు వాతావరణశాఖ చల్లటి కబురు అందించింది. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, సత్యసాయి, చిత్తూరు జిల్లాలను నైరుతి రుతుపవనాలు తాకినట్టు భారత వాతావరణశాఖ తెలిపింది. ఈ నెల 10వ తేదీకల్లా ఏపీలో సగానికి పైగా భూభాగానికి రుతుపవనాలు తాకే అవకాశముందని పేర్కొంది. వచ్చే రెండు.. మూడు రోజుల్లో తొలకరి జల్లు పడే అవకాశముందని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. పేజి 2లో ▶

# స్టేర్‌సిటీ.. భవిష్యత్ టెక్నాలజీకి వారధి:



- మాస్కోలో స్టేర్‌సిటీని సందర్శించిన లోకేశ్
- క్వాంటం టెక్నాలజీ, ఏఐ సేవలపై అవగాహన
- డిజిటల్ హెల్త్‌కేర్, సైబర్ సెక్యూరిటీపై ప్రజంటేషన్
- స్టేర్‌సిటీ భవిష్యత్ టెక్నాలజీకి వారధి: లోకేశ్

2లో

## రేవంత్ సర్కార్..
### ప్రభుత్వ భూమిని పెద్దలకు అప్పగిస్తోంది: కవిత



2లో..

# మత్స్యనారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు

మొగల్తూరు జూన్ 6 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్



పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామం కనకదుర్గమ్మ బీచ్ లో వేంచేసి ఉన్న శ్రీ మత్యనారాయణ స్వామి వారి ఆలయం నందు శనివారం ఉదయం ఏటి మొండి గ్రామానికి చెందిన పెద్ద, బర్రె సీతారామరాజు వీర్ల వెంకమ్మ కుమారులు కృష్ణ మోహన్, నాగలక్ష్మి మరియు కుమారస్వామి శాంతి కుమారి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం వారి ఆర్థిక సహకారంతో ఆలయ ఆవరణలో భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. గ్రామం నలుమూలల నుండి సుమారుగా 500 మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని అనంతరం ప్రసాదమును స్వీకరించారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

## రెడ్డిగూడెం మండలంలో పలు ఎరువుల దుకాణాల్లో పరిశీలించిన ఎమ్మార్వో జె సుశీల దేవి.





మైలవరం, జూన్ 6 : జనసముద్రం ప్రతినిధి: ( జి అశోక్)

రెడ్డిగూడెం మండలంలో పలు ఎరువుల దుకాణాల్లో తహసీల్దార్ జె.సుశీలాదేవి మరియు ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి షేక్.టిప్పు సుల్తాన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖరీఫ్ సీజన్లో రైతులకు అవసరమైన ఎరువులను నిబంధనల మేరకు ఎమ్మార్పీ కి మాత్రమే విక్రయించాలని డీలర్లను ఆదేశించారు. ఎవరైనా అనధికారికంగా విక్రయిస్తే సంబంధిత డీలర్ల పై తగు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ అన్నారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్ లు పరిశీలించారు. ఏవో మాట్లాడుతూ ఇక నుంచి (ఏపీ ఏఐఎంఎస్ వ్యాప్) ద్వారానే రైతులకు యూరియా మరియు డి.ఏ.పి.అమ్మకాలు జరుగుతాయని, రైతులు అందరూ గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ఎమ్.బిజలి పాల్గొన్నారు.

## ఘనంగా ఆచారి జన్మదిన వేడుకల్.



జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.

జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి జన్మదినం సందర్భంగా అమనగల్ పట్టణంలో బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు కండె హరిప్రసాద్.బిజెపి నాయకులతో కలిసి కేకు కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియాజేశారు.అంతకముందు ప్రభుత్వ హాస్పిటల్లో పేషెంట్స్ కు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్.జిల్లా కార్యదర్శి.గోరటి నర్సింహ్మా. వైస్ చైర్మన్ గీతాచారి. తోటగిరి. కౌన్సిలర్స్.కోఆప్షన్ మెంబర్స్.చుక్క అల్లాజి.బిజెపి సినియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేల ఫోన్లు ట్యాప్ చేశారు.. ప్రైవేటు సంభాషణలు విన్నారు: ఎంపీ చామల

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి శనివారం సిట్ అధికారుల ఎదుట హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "2023 జులైలో నేను టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్‌గా ఉన్న సమయంలో నా ఫోన్ ట్యాప్ అయిందని అధికారులు చెప్పారు. అప్పుడు పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి సన్నిహితంగా ఉన్నాను. ఆయన టీమ్ సభ్యుడిగా ఉన్నందుకు నా ఫోన్ ట్యాప్ చేశారు.

భారాస నేత హరీశ్‌రావు ఒప్పుకొంటారో లేదో కానీ.. ఆయన ఫోన్ కూడా ట్యాప్ అయింది. ట్యాపింగ్ వల్లే హరీశ్‌రావు తన డ్రైవర్, పీఏను మార్చుకున్నారు. తన ఫోన్ ట్యాప్ అయినట్లు కవిత ఇప్పటికే ఎన్నోసార్లు చెప్పారు. అధికారాన్ని దుర్వినియోగం చేయడంలో కేసీఆర్‌ను మించినవారు లేరు. సిట్ అధికారులు చెప్పింది వింటే ప్రజలు ఆశ్చర్యపోతారు. వేల ఫోన్లు ట్యాప్ చేశారు.. ప్రైవేటు సంభాషణలు విన్నారు" అని ఎంపీ చామల తెలిపారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే

**ఇదే తమ మొదటి డిమాండ్..కొనసాగిస్తాం కూడా**

**ప్రవేశ పరీక్షల అవతవకలకు బాధ్య వహించాల్సిందే**

**కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే డిమాండ్**

**జంతర్ మంతర్ వద్ద ధర్నా...ధర్నాలో పాల్గొన్న పర్యావరణవేత్త వాంగ్‌చుక్**

నీట్ తదితర ప్రవేశ పరీక్షలు, రిక్రూట్మెంట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న కష్టనష్టాలను పరిష్కరించేందుకు ప్రస్తుత విద్యా వ్యవస్థను సంస్కరించాలని కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్ చేసింది. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ శనివారంనాడు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించింది. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఈ నిరసనలకు నాయకత్వం వహించగా, ప్రముఖ విద్యావేత్త, యాక్టివిస్ట్ సోనమ్ వాంగ్‌చుక్, పార్టీ మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇది సుదీర్ఘ పోరాటమని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్ ఆరంభం మాత్రమేనని సీజేపీ స్పష్టం చేసింది. సీజేపీ మద్దతుదారులను ఉద్దేశించి అభిజీత్ దీప్కే మాట్లాడుతూ, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేంత వరకూ నిరసనలు కొనసాగుతాయని ప్రకటించారు. ఇంకెంతమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునేంత వరకూ అధికారులు వేచిచూస్తారని నిలదీశారు. తమ డిమాండ్ల నెరవేరేంత వరకూ ఈ ఉద్యమం కొనసాగుతుందన్నారు. నిరసనలకు దిగితే జైలులో పెడతారేమోనని తన తల్లి భయపడినట్టు దీప్కే చెప్పారు. 'తమ పిల్లలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పితే ఏమవుతుందోనన్న భయం ఈ దేశంలోని ప్రతి తల్లికి ఉంది. ఈ ప్రభుత్వానికి భయపడి ఎంతకాలం బతకాలని ఆయన ప్రశ్నించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలని నెలరోజుల నుంచి డిమాండ్ చేస్తున్నప్పటికీ చర్చలు తీసుకోవడం లేదని, దీనికి బదులు ఇతర అంశాలపైనే వాళ్లు దృష్టి పెట్టారని అన్నారు. సీజేపీ అకౌంట్లు హ్యాక్ చేయడం, పోస్టులు డిలీట్ చేయడం చేస్తున్నారని చెప్పారు. పోస్టులను డీలీట్ చేయవచ్చు కానీ, తమను ఏమార్చలేరని అన్నారు. పేపర్ లీక్‌లు, విద్యావ్యవస్థలో తప్పిదాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల పేర్లను ఆయన చదవి వినిపించారు. విద్యార్థుల మృతికి సీజేపీ సంతాపం ప్రకటించింది. జంతర్‌మంతర్ నిరసనల్లో పాల్గొనేందుకు ఆయన అమెరికాలోని బోస్టన్ నుంచి ఢిల్లీకి వచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్రను చేత్తో పట్టుకుని కనిపించారు. జంతర్ మంతర్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ విద్యాశాఖ మంత్రిగా ఆయన ఉండాలని కోరారు. అయితే తనకు రాజకీయాల్లో ప్రవేశించాలనే ఆలోచన లేదని వాంగ్‌చుక్ స్పష్టం చేశారు. యువకులే ఆ బాధ్యత చేపట్టాలన్నారు. రాజకీయవేత్తలు, ప్రభుత్వ అధికారుల పిల్లలు ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే చదవాలని తాను కోరుకుంటు న్నట్టు చెప్పారు. సీజేపీ నిరసనలకు ప్రభుత్వం అనుమతించడాన్ని ఆయన స్వాగతించారు. నిరసన తెలపడం తనకు ఇష్టం లేకున్నా న్యాయం కోసమే ఆ పని చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఉన్న విద్యావ్యవస్థలో మార్పు జరగాలని అన్నారు. కాగా, తదుపరి నిరసన ప్రదర్శనను జూన్ 23న న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో నిర్వహించే ఆలోచనలో సీజేపీ ఉంది. ఈ కార్యక్రమంలో వందలాదిమంది యువత పాల్గొని కాక్రోజ్ జనతాపార్టీకి మద్దుతగా నిలిచారు.

# అష్టదరిద్రులు అడ్డంపడ్డా అభివృద్ధి ఆగదు

మొదటిపేజీ తరువాయి

అభివృద్ధికి అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని ధ్వజమెత్తారు. కాళ్లలో క్టటెలు పెట్టినా.. మూసీలో పడి దొర్లినా వాళ్లను పట్టించుకోమని విమర్శించారు. అసూయ పడేవాళ్లు, అజీర్ణం చేసుకునేవాళ్లు ఎప్పుడూ ఉంటారని ఎద్దేవా చేశారు. రూ.2,284 కోట్లతో 239 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ నిర్మిస్తున్నారు. చుక్కనీరు ఎత్తిపోయకుండా లక్షల మెట్రిక్ టన్నుల పంట పండలేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ నీళ్లున్నా కాళేశ్వరం నీళ్లు అనేవారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరాన్ని రూ.లక్ష కోట్లు వెచ్చిస్తే గోదావరి పాలయ్యాయని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో విధ్వంసం చేస్తే.. మేం వికాసం వైపు నడిపిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు అసూయ, పగ తమపై చూపండని.. కానీ ప్రజలపై కాదని చెప్పారు. సమస్యలు వస్తే పారిపోమని.. నిలబడి కొట్లాడి పరిష్కరించుకుంటామని అన్నారు. ఫామ్‌హౌస్ కేడీతోనైనా, ఢిల్లీలో మోదీతోనైనా కొట్లాడేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. చేతకాకపోతే దిగిపొమ్మంటున్నారని.. తాము అల్లాటప్పాగా రాలేదని చెప్పారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సంగతి చెబుతామని హెచ్చరించారు. మర్యాద తప్పితే.. పొలిమేరలు కూడా దాటనివ్వమని వార్నింగ్ ఇచ్చారు. మోదీని చూపి భయపెట్టాలనుకుంటే.. ఇక్కడెవరూ భయపడేవారు లేరని చెప్పుకొచ్చారు ఈనెల 15 తర్వాత వడ్లు కొనకపోతే కేంద్రం సంగతి చూస్తామని హెచ్చరించారు. మాకు మాటలే కాదని.. చేతలు కూడా తెలుసునని అన్నారు. కేంద్రం నుంచి నిధులు ఎలా తెచ్చుకోవాలో తమకు తెలుసునని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోందని వ్యాఖ్యానించారు. భూముల ధరలు బాగా పెరిగాయని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ పెరగడంతో వ్యవసాయం కుంటుపడిందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో 1.34 కోట్ల మంది నివసిస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు హైదరాబాద్ చుట్టూ కూరగాయలు పండేవని వెల్లడించారు. గడ్డిఅన్నారం నుంచి ఫ్రూట్ మార్కెట్‌ని ఇక్కడికి తరలించారని ప్రస్తావించారు. రేకుల షెడ్లు వేస్తే.. అవి గాలి దుమారానికి ఎగిరిపోయాయని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ నిర్మిస్తామని హామీ ఇచ్చామని చెప్పారు. పండ్ల మార్కెట్ కోసం మనం చేసిన ప్రయత్నాన్ని అడ్డుకోవాలని చూశారని ధ్వజమెత్తారు. అందరి అవసరాలు తీర్చేలా మార్కెట్ నిర్మాణం చేయబోతున్నామని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌తో ఏటా రూ.8 వేల కోట్ల ఆదాయం వస్తుందని తెలిపారు. మన ప్రాంతంలో రైతులు అన్ని రకాల పండ్లు పండించాలని ఆకాంక్షించారు. ఫార్మా సిటీ వద్దని ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేయబోతున్నామని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ స్థాయి కంపెనీలను ఇక్కడికి తీసుకురాబోతున్నామని వివరించారు. కాలుష్యం లేని పరిశ్రమలే ఈ ప్రాంతానికి వస్తాయని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ, మార్కెట్, ఆర్ఆర్ఆర్ వద్దంటూ అడ్డం పడుతున్నారని చెప్పుకొచ్చారు. వరంగల్ ఎయిర్‌పోర్టు వద్దని అడ్డుకుంటోందని ఆగ్రహించారు. గతంలో కావాలని మనం పోరాడితే.. ఇప్పుడు అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధి చేద్దామంటే అడ్డుపడుతున్నారు.. ధర్నాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. 2034 వరకు ప్రజాపాలన ఉంటుందని స్పష్టం చేశారు. ఔర్ ఏక్ బార్.. కాంగ్రెస్ సర్కార్.. తమ నినాదమని ఉద్ఘాటించారు. అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. ఎంతమంది అడ్డం పడినా అభివృద్ధి పనులు ఆగవని తేల్చిచెప్పారు. సదుపాయాలు ఉంటేనే అంతర్జాతీయ స్థాయి నగరం అవుతుందని తెలిపారు. 'కారు' పూర్తిగా చెడిపోయి కార్ఖానాలో ఉంది. ఎన్ని మరమ్మతులు చేసినా.. చెడిపోయిన ఆ కారు ఇక పనికిరాదు. కేసీఆర్ కుర్చీ వేసుకొని కూర్చొని.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మిస్తానని చెప్పారు. కానీ.. గెలిచిన తర్వాత పట్టించుకోలేదు. మేం అభివృద్ధి చేస్తుంటే.. అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామని బీఆర్ఎస్ చెబుతోంది. కాలుష్యం వెదజల్లే ఫార్మాసిటీ వద్దని.. ఫ్యూచర్‌సిటీ నిర్మిస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన 500 కంపెనీలు తీసుకురావాలని యత్నిస్తున్నాం. బీఆర్ఎస్ నేతలు దశాబ్దంలోనే శతాబ్దానికి సరిపడా విధ్వంసం చేశారు. తెలంగాణలో పండిన ధాన్యాన్ని కొనలేని మోదీ గద్దె దిగాలి. రాహుల్ గాంధీని ప్రధాని చేసి.. మొత్తం ధాన్యాన్ని కేంద్రంతో కొనిపిస్తా. పాలమూరు- రంగారెడ్డికి జాతీయ హోదా తెస్తా. మెట్రో విస్తరణకు, ఆర్ఆర్ఆర్‌కు వెంటనే నిధులు తీసుకొస్తా అని సీఎం అన్నారు.

# మద్యనిషేధ హామీని గాలి కొదిలేసిన జగన్

మొదటిపేజీ తరువాయి

దుష్ప్రచారం చేయడం, ఫేక్ రాజకీయాలు చేయడం గొడ్డలి పార్టీ విధానం, సిద్ధాంతమని విమర్శించారు. అధికారంలో ఉన్నామని... సహనం, ఓపిక అవసరమని.. కానీ గొడ్డలి పార్టీ ఆగడాలు శ్రుతిమించితే వదిలిపెట్టమని హెచ్చరించారు. మంచి ఆలోచనలు చేసే వాళ్లకు మంచి వాళ్లే సహాయపడతారని అన్నారు. చెడు ఆలోచనలు చేసే వాళ్ల చుట్టూ గొడ్డలి బ్యాచ్ జమ అవుతుందని ఎద్దేవా చేశారు. ఇకపై టీడీపీకి ఓటమి లేదని, రాదని తెలిపారు. ఆ స్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలతో మంచిగా ఉంటున్నామని, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తున్నామని.. సంక్షేమ పథకాలు – అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు స్వేచ్ఛను ఇచ్చామని చెప్పుకొచ్చారు. ముఖ్యంగా ఆత్మవిమర్శ చేసుకుంటున్నామని.. అందుకే టీడీపీకి ఓటమి రాదని పేర్కొన్నారు. పార్టీ పదవులు మొదలుకుని టికెట్ల కేటాయింపుల వరకు నిరంతరం సర్వేలు చేయిస్తున్నామని తెలిపారు. ప్రజలు, కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రం, పార్టీ శ్రేయస్సు కోసం తప్పులు చేసిన వాళ్లని వదిలించుకుంటానని స్పష్టం చేశారు. ఎన్నికల్లో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఏం ప్రచారం చేశారో... అవన్నీ తమ ప్రభుత్వం చేస్తోందని అన్నారు. తమ ప్రభుత్వం చేస్తున్న మంచిని గడప గడపకు వెళ్లి చెప్పాలని దిశానిర్దేశర చేశారు. ఆనాడు చెప్పిన వాటిని ఈనాడు నెరవేరుస్తున్నామనే విషయాన్ని ప్రజలకు గుర్తు చేయాలని అన్నారు. మంగళగిరిలో టీడీపీ గెలిచి చాలా కాలమైందని... 2019 ఎన్నికల్లో నారా లోకేశ్ పోటీ చేసినా ఓడిపోయారని ప్రస్తావించారు. ఆ తర్వాత పట్టుపట్టి పనిచేశారని.. 2024లో అద్భుత విజయం సాధించారని ప్రశంసించారు. గెలిచిన తర్వాత కూడా మంగళగిరిలో లోకేశ్ చక్కగా పని చేస్తున్నారని.. ఇప్పుడు మంగళగిరి టీడీపీకి కంచుకోటగా మారిందని చెప్పుకొచ్చారు. యుద్ధాన్ని గెలిపించే బాధ్యత తనదని... తనతో పాటు అలుపెరగకుండా యుద్ధం చేసే

బాధ్యత టీడీపీ శ్రేణులదని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కేంద్రంలోనూ గతానికి మించి ఓట్లు రావాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కార్యకర్తలను ఆదుకునేందుకు పార్టీ పరంగా చేయాల్సిందంతా చేస్తామని స్పష్టం చేశారు. కార్యకర్తలకు అన్నిరకాలుగా అండగా ఉంటామని... ప్రభుత్వం చేసే అభివృద్ధిని అందిపుచ్చుకునేలా కార్యకర్తలు ఆలోచించాలని అన్నారు. భవిష్యత్తు రాజకీయాలకు కూటమితోనే వెళ్తున్నామని.. వెళ్తామని స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల ముందు బీజేపీతో పొత్తులో ఉన్నా కూడా ఓట్లు చీలకూడదనే.. టీడీపీతో కలుస్తానని పవన్ కల్యాణ్ చెప్పారని అన్నారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో కూటమిగా వెళ్లడంతోనే 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో గెలిచామని ప్రస్తావించారు. పార్టీ అగ్రనేతలు మొదలుకుని... కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ బ్రాడ్ మైండ్‌తో ఆలోచించాలని సీఎం చంద్రబాబు మార్గనిర్దేశర చేశారు.

# అన్నామలైకు తోడుగా..

## ఒక్క రోజులోనే 14లక్షల మంది..!

మొదటిపేజీ తరువాయి

ఐపీఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసి మంచి ఉద్దేశంతో నాడు భాజపాలో చేరానని, అదే ఉద్దేశంతో నేడు కొత్త పార్టీ వైపు అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ఒక సామాన్యుడు రాజకీయాల్లోకి రావడం చాలా పెద్ద విషయమని అన్నారు. నేతల దగ్గరకు ప్రజలకు తీసుకువెళ్లడం కాకుండా.. రాజకీయాలనే ప్రజల వద్దకు తీసుకువెళ్లడమే తన ఆలోచన అని పేర్కొన్నారు. సంప్రదాయ, వంశపారంపర్య రాజకీయాలను అంతం చేయడానికి తనతో కలసిరావాలని యువతను కోరారు.

# రాయలసీమ జిల్లాలను తాకిన నైరుతి రుతుపవనాలు

మొదటిపేజీ తరువాయి

నైరుతి రుతుపవనాలు గురువారం కేరళను తాకాయి. సాధారణంగా జూన్ ఒకటో తేదీ నాటికి కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించాల్సి ఉండగా మూడురోజులు ఆలస్యంగా చేరుకున్నాయి. జూన్ నుంచి సెప్టెంబరు వరకు రుతుపవనాల సీజన్‌లో 90 శాతం వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. రుతుపవనాలు తాకినా ఉక్కపోత, వేడిమి పరిస్థితులు వెంటనే తగ్గవని, దక్షిణ కోస్తాలో వేడిగాలుల ప్రభావం కొద్ది రోజులు ఉంటుందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.

# స్బేర్‌సిటీ.. భవిష్యత్ టెక్నాలజీకి వారధి:

మొదటిపేజీ తరువాయి

రష్యా పర్యటనలో భాగంగా మంత్రి నారా లోకేశ్.. మాస్కోలోని స్బేర్‌సిటీని సందర్శించారు. స్బేర్ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్ ఎఫిమోవ్ ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వ్యాధి నిర్ధరణ, ఇతర ఆవిష్కరణలతో కూడిన ఏటీఎంపై మంత్రి లోకేశ్ ఆరా తీశారు. ఈ క్రమంలోనే క్వాంటం టెక్నాలజీ, ఏఐ ఆధారిత సేవలు, డిజిటల్ హెల్త్‌కేర్, సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ తదితర అంశాలపై స్బేర్‌సిటీ ప్రతినిధులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఆవిష్కృతమైన స్బేర్ సిటీ.. భవిష్యత్ టెక్నాలజీకి వారధిగా నిలుస్తుందని లోకేశ్ కొనియాడారు. అనంతరం స్బేర్ ఆధ్వర్యంలో నడుస్తున్న విభిన్నమైన పాఠశాల 'స్కూల్ 21'ను సందర్శించారు. సంప్రదాయ విద్యావిధానానికి భిన్నంగా అక్కడ అనుసరిస్తున్న విధానాలను నిర్వాహకులు, విద్యార్థుల ద్వారా ప్రత్యక్షంగా తెలుసుకున్నట్లు ఆయన 'ఎక్స్' వేదికగా తెలిపారు.

# రేవంత్ సర్కార్..

## ప్రభుత్వ భూమిని పెద్దలకు అప్పగిస్తోంది: కవిత

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ.లక్ష కోట్ల ప్రభుత్వ భూమిని పెద్దలకు అప్పగిస్తోందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. సీఎం కుటుంబ సభ్యులు, ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు భూదందాలో ఉన్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వ భూములను కాపాడేందుకు అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళతామని పేర్కొన్నారు. హైడ్రా వెళ్లి



పేదల కాలనీల్లో దాడులు చేసి పెద్దలకు అప్పగిస్తుందన్నారు. అప్పుడు కేటీఆర్ పాలన నడిచింది.. ఇప్పుడూ కేటీఆర్ పాలనే నడుస్తోందన్నారు. అప్పుడు కేటీఆర్ అంటే కేసీఆర్, తన్నీరు హరీశ్‌రావు, రామారావులు అని.. ఇప్పుడు కేటీఆర్ అంటే కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. తెలంగాణ.. ప్రజల జాగీరే అని, పవన్ కల్యాణ్ జాగీర్ ఎంతమాత్రం కాదన్నారు.

# వార్డులో ఉన్న సమస్యల పరిష్కారానికి వార్డు సభల ఏర్పాటు





- ●మునిసిపల్ కమిషనర్ కె. చంద్ర ప్రకాష్ రెడ్డి,కౌన్సిలర్ ఎండి.లయిక్ అహ్మద్

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

భువనగిరి మునిసిపల్ 30వ వార్డు పహడినగర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం రోజున ముగింపు సభలో మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారం కోరకే 99 రోజుల ప్రణాళికలతో వార్డు సమస్యల పరిష్కారానికి ఇట్టి సభలు ఏర్పాటు చేశామని ఈ సభ ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని వార్డు కౌన్సిలర్ ద్వారా పరిష్కరించే విధంగా ముందుకు వెళ్లామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికలో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణం,చెట్ల పెంపకం మురికి కాలువలో పూడికతీత మురికి కాలువల నిర్మాణం మంచినీటి సౌకర్యం,పైప్ లైన్ల లీకేజీ ఇలా ముందస్తు చర్యలతో ముందుకు వెళ్లాలని ఉద్దేశంతోనే వార్డు సభలో ఇట్టి అంశాలను ప్రజలతో చర్చించి వారి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని వారు అన్నారు.కావున ఇట్టి సబల ద్వారా తమ సమస్యలను తెలుపుకోవచ్చని వారు తెలిపారు.ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ ఎండి.లయిక్ అహ్మద్ మాట్లాడుతూ వార్డు సభ ప్రారంభోత్సవ సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు వార్డుల్లో చెత్త మరియు పిచ్చి మొక్కలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను శుభ్రం చేయడం జరిగిందని అన్నారు.అదేవిధంగా మంచినీటి సౌకర్యార్థం ఎమ్మెల్యే కుంభశీ అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రూరల్ పోలీస్ స్టేషన్ గల్లీలో ఒక బోరు వేయించుకోవడం జరిగిందని తెలిపారు.అది 30 ఫీట్లకే నీరు రావడం జరిగిందని అన్నారు.భవిష్యత్తులో ఇంకుడు గుంతల నిర్మాణం మొక్కల పెంపకం మరిన్ని మంచినీటి బోర్లా ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు.ప్రజలు కోరుకునే విధంగా వార్డ్ లో ప్రజాపాలన అందిస్తానని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అతి త్వరలో నూతన పింఛన్లను ఇస్తుందని,ఇందిరమ్మ ఇండ్లు రెండో విడత కూడా ఇస్తుందని అన్నారు.ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేరవేయడమే నా కర్తవ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ గోలి నరేందర్,సూపర్వైజర్ సి.మంజుల,ఆర్.పి బ్రమనాంబ, రిటైర్డ్ హెడ్మాస్టర్ భువనగిరి సత్యనారాయణ, నాయకులు ఎండి.జబ్బర్, ఎండి. అహ్మద్, బబ్బు, ఎండి.సిరాజ్, ఎండి. కామిల్, ఎంఏ. మాజిద్, ఇమ్రాన్, మహబూబ్, వహీదా బేగం తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అరిగోస తప్పదా....?





- ●చిన్నగనాపూర్ గ్రామ ప్రజలు లారీల కోసం ధర్నా..

**కొల్చారం, జూన్ 06 ( జన సముద్రం న్యూస్):-**

రైతులు ఆరుగాలం కష్టపడి చమట నీరు గారి పోతుంటే రైతాంగము కన్నీటి పర్యంతం చెందుతుంది. అధికారుల అలసత్వం పై ఆగ్రహించిన రైతులు రోడిక్ కావాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. కొల్చారం మండలంలోని చిన్నగనాపూర్ ప్రాథమిక సొసైటీ ముందు మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారిపై గ్రామ రైతులు లారీల కోసం శనివారం ఉదయం ధర్నా చేశారు. ఓవైపు వర్షాలు మరోవైపు లారీల కొరత ఇదేం గోస అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తాము వరి పంట పండించడమే పాపమా దేవుడా అంటూ వారి బాధను వెల్లబోసుకున్నారు. వరి పంటను కోసి రెండు నెలలు అవుతున్నప్పటికీ కూడా ఇప్పటివరకు ధాన్యము కొనుగోలు వద్ద, లారీలు లేక తూకం వేయడం లేదని తూకం వేసిన మూడువేల బస్తాలు ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లారీలు రాక ఒక తిప్పలు సాయంత్రం అయితే చాలు గుండె పగిలేలా బాధపడుతున్నామంటూ రైతులు తెలిపారు. ధర్నా చేసిన విషయము తెలుసుకున్న కొల్చారం ఎస్సై చిన్న ఘనాపూర్ గ్రామానికి చేరుకుని రైతులను శాంతించే ప్రయత్నం చేయగా రైతులు మాత్రం ఏ మాత్రం తగ్గకుండా రోడ్డుపైనే కూర్చున్నారు. వెంటనే ఎస్సై కొల్చారం తహసిల్దార్ తో మాట్లాడుతానని మీ సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని అలాగే అన్లోడింగ్ అయ్యేలా లారీలు వచ్చేలా చూస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మంద నాగయ్య, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బొబ్బిలి సందీప్ కుమార్, డైరెక్టర్ సోమ నర్సింలు, మాజీ వార్డు మెంబర్ కమ్మరి మల్లేశం, వడ్ల ఉదయ్ కిరణ్ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

## :- ఆర్టీఐఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా,, కొర్ర, కిషన్ నాయక్

**రంగారెడ్డి జిల్లా న్యూస్ (జూన్ 6 )జనసముద్రం**

- ●రాష్ట్రంలో అని జిల్లాలలో ఆర్టిఐ జిల్లా మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలి




రైట్ టు ఇన్ఫర్మేషన్ ఆక్టివిస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం-2005 బలోపేతం కొరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా,, కొర్ర. కిషన్ నాయక్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం జిల్లా మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో (గ్రామపంచాయతీ స్థాయి రాష్ట్ర స్థాయి వరకు) సమాచార బోర్డులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే సమాచార హక్కు చట్టం సెక్షన్ 4(1)(బి) ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని, సెక్షన్ 26 అనేది చాలా కీలకమైనది.ఇది ప్రజలకు సమాచార హక్కుపై అవగాహన కల్పించడానికి మరియు ఈ చట్టాన్ని సమర్థవంతగా అమలు చేయడానికి ప్రభుత్వాలు చేపట్టావాల్సిన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ముఖ్యంగా సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారులు, కార్యకర్తల రక్షణకు సంబంధించిన మెమో నం. 33086ను సమర్థవంతంగా అమలు చేయాలని విన్నవించారు. దరఖాస్తుదారుల వివరాలు బహిర్గతం కాకుండా చూడాలని, వారికి చట్టప్రకారం గడువులోపు సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో నిర్వహించే ఆర్టిఐ కార్యక్రమాల్లో సొసైటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఆర్టీఐ ఆక్టివిస్ట్ సొసైటీ ప్రభుత్వ అధికారులతో సమన్వయంతో నిరంతరం ఆర్టిఐ చట్టం అమలుకు కృషి చేస్తుందని తెలిపారు. తమ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజలకు సమాచార హక్కు చట్టంపై, భారత రాజ్యాంగ పీఠిక, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణ, రోడ్ సేఫ్టీ, ప్లాస్టిక్ నివారణ పర్యావరణ పరిరక్షణ, అడవుల సంరక్షణ పై అవగాహన కార్యక్రమాలు , చేపడుతున్నట్లుగా సంక్షిప్తంగా చెప్పాలంటే సెక్షన్ 26 అనేది =౫×(ఆర్టీఐ), చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి ప్రభుత్వానికి అప్పగించిన ఒక్క బాధ్యత అని కిషన్ నాయక్ చేపిన్నారు.



డా,, కొర్ర. కిషన్ నాయక్
RTIAS రాష్ట్ర అధ్యక్షులు
ఫోన్ నెం 9885122005

### పర్ణశాలలో నిర్వహించిన SIR శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సంతోష్

**జన సముద్రం న్యూస్ జూన్ 6 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**



భారత ఎన్నికల సంఘం చేపట్టనున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం (ూ×= - ూజూవఎఱaశ్రీ ×ఇవఅంఱజవ =వజఅంఱశీఅ) పై అవగాహన కల్పించేందుకు దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాలలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దీూూ-1 కుంజా సంతోష్ ముఖ్య అతిథిగా పాల్గొని బూత్ స్థాయి ఏజెంట్లకు (దీూూ-2) దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కుంజా సంతోష్ మాట్లాడుతూ ఎన్నికల్లో సరైన ఓటర్ల జాబితా ఎంతో కీలకమని, ూ×= ప్రక్రియను ప్రతి బూత్ స్థాయిలో విజయవంతం చేయాల్సిన బాధ్యత దీూూలు, బూత్ అధ్యక్షులు మరియు పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఇంటింటి ధృవీకరణ చేపట్టి అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని సూచించారు.అలాగే కొత్త ఓటర్ల నమోదు, మరణించిన లేదా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాల గుర్తింపు, పేర్లు మరియు చిరునామాల సవరణ వంటి అంశాలపై దీూూలకు సమగ్ర అవగాహన కల్పించారు. పార్టీ తరఫున అందుబాటులో ఉన్న 2002 ఓటర్ల జాబితాను రిఫరెన్స్‌గా వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కుంజా ధర్మారావు, బీజేపీ మండల ఇంచార్జీ గూనూరి రమణ, బీజేపీ మండల అధ్యక్షులు త్రినాథ్ రెడ్డి, బూత్ అధ్యక్షులు, శక్తికేంద్ర ఇంచార్జిలు, దీూూలు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.ఇది ఇలా ఉండగాపశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల అనంతరం, సరిహద్దు దేశాల నుండి మన దేశంలో అక్రమంగా చొరబడ్డ వేలాదిమంది ఎన్నికల అనంతరం పశ్చిమబెంగాల్ వదిలి వెళ్లిపోయినట్లు మీడియా ద్వారా వార్తలు వచ్చాయని అటువంటివారు ఈ ప్రాంతంలో ఉన్నట్లయితే వారిని ఓటర్ లిస్ట్ నుండి తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# రక్తదానం జీవన వరం- కార్మిక సంక్షేమం సమాజానికి బలం-ఈటల రాజేందర్





- ●మన రక్తం ఒకరి జీవితాన్ని కాపాడుతుంది.మన సేవ ఒక కార్మికుడి భవిష్యత్తును మార్చుతుంది
- ●సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయం
- ●ఆర్భాటాలకు దూరంగా... సమాజ సేవకు అంకితమైన కార్యక్రమాలు

**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**

మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ డివిజన్ అవుషాపూర్ లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు వారి స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ విచ్చేసి,వారి చేతుల మీదుగా వేలాది మంది కార్మికులకు లేబర్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, “రక్తదానం అనేది మహాదానం.మనం ఇచ్చే ఒక యూనిట్ రక్తం ముగ్గురు ప్రాణాలను కాపాడగలదు.సమాజంలో ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు అండగా నిలవాలి.జన్మదినాలు,శుభకార్యాలు వంటి సందర్భాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం” అని అన్నారు.అలాగే కార్మికుల సంక్షేమం గురించి మాట్లాడుతూ, “దేశ నిర్మాణంలో కార్మికుల పాత్ర ఎంతో గొప్పది.వారి కష్టంతోనే అభివృద్ధి సాధ్యమవుతోంది.లేబర్ కార్డులు కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు,బీమా సౌకర్యాలు,విద్యా మరియు వైద్య ప్రయోజనాలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.ప్రతి అర్హత కలిగిన కార్మికుడు లేబర్ కార్డు పొందాలని,వారి హక్కులను కాపాడేందుకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని” పేర్కొన్నారు.జన్మదిన వేడుకలను ఆర్భాటాలకు పరిమితం చేయకుండా,సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలు,కార్మికులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఏనుగు సుదర్శన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్,మాజీ అధ్యక్షులు కామారెడ్డి ఇంచార్జ్ పట్లోళ్ల విక్రమ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిలు అమర మోహన్ రెడ్డి,గోనె శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు గొంగల్లా బాలేష్,డివిజన్ అధ్యక్షులు,వివిధ మోర్చా అధ్యక్షులు,పతాధికారులు,మాజీ ప్రజా ప్రతినిధులు,రాష్ట్ర మరియుజిల్లా నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వదేశాగమన సందర్భంగా సన్మానం





**జనసముద్రం న్యూస్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 6,2026**

కాగజ్ నగర్ పట్టణంలో శనివారం రోజు పద్మశాలి కుల బాంధవులు కలిసి
విదేశీ ( లండన్, యూకే ) యాత్రను విజయవంతంగా ముగించుకుని మాతృభూమికి ( కాగజ్ నగర్ కు) తిరిగి వచ్చిన సందర్భంగా గుల్లపల్లి ఆనంద్, లావణ్య దంపతులను వారి గృహంలో కాగజ్ నగర్ పట్టణ పద్మశాలి సేవా సంఘం నాయకులు పూల మాలలు, శాలువాతో ఘనంగా సత్కరించి, సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు గుల్లపల్లి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వడ్నాల వెంకన్న, కోశాధికారి కొక్కుల మురళి తోపాటు మహిళా సంఘం నాయకురాలు పొన్న స్రవంతి, మామిడాల రామకృష్ణ, నూతి సుదర్శన్, వలపదాసు రమేష్, కొంపల్లి సుదర్శన్, వంగరి మొగిలి, గడుదాసు శంకర్, దండే లక్ష్మణ్, సుంక లింగమూర్తి,మాచర్ల శ్రీనివాస్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్ సమాజ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

**ఎల్కతుర్తి జూన్ 6(జనసముద్రం)**



ట్రాన్స్‌జెండర్ సమాజ సభ్యులకు గుర్తింపు, సంక్షేమ పథకాల అందుబాటు, సామాజిక భద్రత కల్పించే లక్ష్యంతో హనుమకొండ జిల్లాలో ట్రాన్స్‌జెండర్ ఐడెంటిటీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అర్హులైన ట్రాన్స్‌జెండర్ సభ్యులకు గుర్తింపు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ట్రాన్స్‌జెండర్‌లకు సమాజంలోని ఇతరుల మాదిరిగానే సమాన హక్కులు, అవకాశాలు లభించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, విద్య, ఉపాధి, ఆరోగ్య సేవలు వారికి సులభంగా చేరేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ట్రాన్స్‌జెండర్‌ల సమస్యల పరిష్కారానికి జిల్లా పరిపాలన ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.గుర్తింపు కార్డులు ట్రాన్స్‌జెండర్ సభ్యులకు అధికారిక గుర్తింపును కల్పించడంతో పాటు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.రాష్ట్ర సలహాదారుడు ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్ సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.అదేవిధంగా, నాయిని రాజేందర్ రెడ్డి ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులకు రాజకీయ, సామాజిక రంగాల్లో అవకాశాలు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీలో కార్యదర్శి పదవి ఇవ్వడం ద్వారా వారికి మరింత ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు.అలాగే ట్రాన్స్‌జెండర్ సభ్యులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యులుగా చేరి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషకరమని తెలిపారు.ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఓరుగంటి లైలా మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు. గుర్తింపు కార్డుల పంపిణీ ద్వారా ప్రభుత్వ పథకాల లబ్ధి మరింత సులభంగా అందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి విశ్వజ, ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులు రింషా, హనీ, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది వెంకటరమణ, రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్‌జెండర్ సభ్యులు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

# హుస్నాబాద్‌లో అనబేరి విగ్రహ పునః ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు

**చాడా వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో**

**ఎల్కతుర్తి మే 6(జనసముద్రం)**



హుస్నాబాద్ పట్టణంలోని సిద్ధిపేట జాతీయ రహదారి మరియు ఆర్టీసీ డిపో క్రాస్ రోడ్డు వద్ద అనబేరి ప్రభాకర్‌రావు విగ్రహ పునః ప్రతిష్ఠాపన కోసం శనివారం స్థల పరిశీలన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్‌రెడ్డి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ దండీ లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారీ పద్మ, మున్సిపల్ అధికారి శివ పాల్గొని విగ్రహ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలించారు.అలాగే సీపీఐ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ, సీపీఐ సిద్ధిపేట జిల్లా సహాయ కార్యదర్శి, మాజీ వైస్ ఎంపీపీ గడిపే మల్లేష్, గూడ పద్మ, చాడా శ్రీధర్‌రెడ్డి, పొదిల కుమారస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్‌కుమార్, జంగా విజయ, సీపీఐ నాయకులు గంబీరావు మధు, అయిలేని మల్లారెడ్డి, రోళ్ల భాగ్య, నిర్మల తదితరులు పాల్గొన్నారు.అనబేరి ప్రభాకర్‌రావు విగ్రహ పునః ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై ఈ సందర్భంగా చర్చించారు.

# అమ్మ పేరుతో మొక్కలు నాటిన ప్రజా హృదయం...

**●ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్‌లో భారీ అవగాహన ర్యాలీ**

**●మహబూబాబాద్, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 6





మహబూబాబాద్ పట్టణంలో పర్యావరణ పరిరక్షణ కోసం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ శ్రీమతి గుగులోత్ జ్యోతి రమేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీ యం.వినోద్ కుమార్ వార్డు కౌన్సిలర్లు శ్రీ బి అజయ్ సారథి, శ్రీమతి చిదిరాల అరుణ్,మాదార బోయిన యాకన్న. గుంటి కార్తీక్ పర్యావరణ జాతీయ అవార్డు గ్రహీత దైద హర్షిత్.అధికారులు, ఉపాధ్యాయులు, పర్యావరణ ప్రేమికులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హరిత మిత్ర అవార్డు గ్రహీత, వనమిత్ర దైద వెంకన్న మాట్లాడుతూ "ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకుని, పర్యావరణ హితమైన కాటన్ బ్యాగులను ఉపయోగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వల్ల భూమి, నీరు, జీవజాలం తీవ్రంగా కాలుష్యానికి గురవుతున్నాయని వివరించారు. అలాగే రోజురోజుకు పెరుగుతున్న భూతాపం (గ్లోబల్ వార్మింగ్) ప్రభావాలను తగ్గించడానికి ప్రతి ఒక్కరూ చెట్ల పెంపకాన్ని తమ బాధ్యతగా భావించాలని సూచించారు అమ్మ పేరుతో ఒక మొక్క అనే సందేశంతో ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని , పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత. నేడు నాటిన ఒక మొక్క రేపటి తరాలకు ప్రాణవాయువును అందిస్తుంది. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి" అని అన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ప్రజలు పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమం ద్వారా పట్టణ ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై మరింత చైతన్యం పెరిగిందని నిర్వాహకులు తెలిపారు. హరితహారం, ప్లాస్టిక్ రహిత సమాజం, ప్రతి ఇంటా ఒక మొక్క అనే లక్ష్యాలతో ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని పలువురు అభిప్రాయపడ్డారు.

# ప్రజాపాలన ప్రగతిప్రణాళిక లో భాగంగా అవగాహనా సదస్సు నిర్వహించిన భరోసా టీం

**●అనంతారం రాంసింగ్ తండా మరియు ప్రతిభ కోచింగ్ అకాడమీ నందు , భరోసా టీం అవగాహన సదస్సు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 6



మహబూబాబాద్ టౌన్ మరియు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి.

మహబూబాబాద్ ఎస్పీ శబరిష్ ఐపీఎస్ ఆదేశానుసారంగ ప్రజా పాలనా- ప్రగతి ప్రణాళిక (90 రోజుల ప్రణాళిక) లో బాగంగా అనంతారం రాంసింగ్ తండా మరియు ప్రతిభ కోచింగ్ అకాడమీ లో భరోసా టీం, అవగాహన కార్యక్రమంను నిర్వహించడం జరిగింది.

నేటి కాలంలో నేరాల అదుపులో అందరు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వారు పేర్కొన్నారు.లింగ వివక్షత చూపించకుండా పిల్లల పెంపకం వుండాలని, తల్లి తండ్రులు తమ పిల్లల పట్ల బాధ్యతయుతంగా మెలగాలని మరియువారిని కనిపెట్టుకొని వుండాలనిసూచించారు. బాల్య వివాహం ల నిర్మూలన గురించి, సైబర్ నేరాలు, మానవ అక్రమ రావణ మరియు మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన గురించి ఎవరైనా మాదక ద్రవ్యాలు తీసుకున్నట్లు తెలిసిన వెంటనే పోలీసు వారికీ సమాచారమివ్వాలని, సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలి వివరించారు. మనకు తెలియని నెంబర్స్ నుండి మహిళలకు ఇబ్బందులు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా పోలీస్ వారికి సమాచార అందించాలని సూచించారు.భరోసా సెంటర్ మరియు విధులు గురించి, మహిళలకు మరియు పిల్లలకు భరోసా సెంటర్ కల్పిస్తున్న సదుపాయాలు గురించి, ఫోక్స చట్టం గురించి ప్రజలకు వివరించారు.భరోసా ఇంచార్జ్ ఎస్ ఐ వి.దీపిక,కో-అర్డినటార్ కౌన్సలర్ సిహెచ్ .జ్యోష్ణ,,లీగల్ సపోర్ట్ పర్సన్ వా. శ్వేత,సపోర్ట్ పర్సన్స్ కే .బేబీ మరియు పి .రేణుక,ఏఎన్ఎం ఎం .పార్వతి డి ఈ ఓ అకౌంటెంట్ బి .రేణుక మరియు రీసిప్షనిస్ట్ కే .మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన ఎరువుల ధరను వెంటనే తగ్గించాలి .

**ఏఐకేఎంఎస్ డిమాండ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జోన్ 6



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎరువుల ధరలను ప్రైవేటు కంపెనీలు ఇష్టం వచ్చినట్టుగా పెంచారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కంపెనీల మీద నియంత్రణ లేదని దీని ద్వారా స్పష్టంగా తెలుస్తుందని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ జడ సత్యనారాయణ ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్లు మాట్లాడారు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య భవనంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఇప్పటికే డీజిల్ పెట్రోల్ పెరిగి రైతాంగం అనేక కష్టనష్టాలకు వచ్చి ఇబ్బంది పడుతుంటే మూలికే నక్కపై తాటిపండు పడ్డట్లు చందంగా ప్రైవేటు కంపెనీలు తమ ఇష్టానుసారంగా కాంప్లెక్స్ వీరుల ధరలను ఒక బస్తాకు 100 రూపాయల నుండి 500 వరకు పెంచారని పెరిగిన ధరలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని పెంచిన ధరలు తగ్గించాలని ప్రభుత్వాలని వారు డిమాండ్ చేశారు రైతులు పండించిన అన్ని రకాల పంటలకు వాస్తవ సాగు పెట్టుబడి ఖర్చులను దృష్టిలోనికి తీసుకొని డాక్టర్ స్వామినాథన్ సిఫారసుల మేరకు ఎం ఎస్ పి సి టు ప్లస్ 50% కనీస మద్దతు ధరలు పెంచాలని ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం నామమాత్రంగా పెంచిన ధరలను ఉపసమరించుకోవాలని

కల్తీ విత్తనాలు ఎరువులను అరికట్టాలని నాణ్యమైన విత్తనాలు ఎరువులు రైతాంగానికి సరిపడినన్ని అందుబాటులో ఉంచాలని సకాలంలో బ్యాంకులు రైతులకు రుణాలు అందజేయాలని నాణ్యమైన విద్యుత్తును రైతాంగానికి సప్లై చేయాలని వరికి బోనస్ డబ్బులు ఖరీఫు రవి సీజన్లకు సంబంధించిన డబ్బులను రైతుల ఖాతాలో వెంటనే వేయాలని ఇంకా కల్లాల మీదనే ఉన్న వరి మొక్కజొన్న పంటలను కొనుగోలు వేగవంతం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు తోకల వెంకన్న చింతా వెంకన్న రామగిరి బిక్షం నున్న ఉపేందర్ దేవ పంగు బిక్షం పూణెం పాపారావు మట్టపెల్లి వీరభద్రం టేకుమట్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహారెడ్డికి తీవ్ర అస్వస్థత





**●నిమ్స్ లో చికిత్స పొందుతున్న నర్సింహారెడ్డి**

**●పరామర్శించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:

భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహారెడ్డి శుక్రవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.అనారోగ్యం కారణంగా గత 20 రోజుల నుండి నిమ్స్ దవాఖానలో డైరెక్టర్ డా.బీరప్ప పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న కొమ్మిడి నర్సింహారెడ్డి శుక్రవారం మధ్యాహ్నం తర్వాత ఒక్కసారిగా తీవ్ర అనారోగ్యానికి గురి అయ్యారు.నర్సింహారెడ్డి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందనే విషయం తెలుసుకున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కొమ్మిడి నర్సింహారెడ్డిని పరామర్శించి,నిమ్స్ డాక్టర్లతో పాటు కుటుంబసభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు.ఎమ్మెల్యేతోపాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పొట్టోల శ్యామ్ గౌడ్,బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ కూడా పరామర్శించారు.

# పేద కుటుంబంలో విషాదం.. చిన్నారి చికిత్సకు సహాయం కోరుతున్న తల్లిదండ్రులు

**●ప్రాణాపాయ స్థితిలో చిన్నారి రజియా**

**●సోమవారమే అత్యవసర ఆపరేషన్ దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి**

చింతపల్లి, జూన్ 06 : జనసముద్రం న్యూస్ ప్రతినిధి



నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలోని మాల్ వెంకటేశ్వర నగర్‌కు చెందిన అవినుద్దీన్--నిరంజన్ దంపతుల కుమార్తె రజియా మొహ్మద్ తీవ్ర కిడ్నీ వ్యాధితో బాధపడుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ మలక్‌పేటలోని కిడ్నీ సెంటర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారికి సోమవారం అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించాల్సి ఉందని వైద్యులు తెలిపారు.రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఈ నిరుపేద కుటుంబానికి లక్షల్లో అయ్యే వైద్య ఖర్చులు భరించడం కష్టంగా మారింది. దీంతో తమ కుమార్తె ప్రాణాలను కాపాడాలని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతూ ప్రజాప్రతినిధులు, దాతలనువేడుకుంటున్నారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌లు ఇప్పటికే ఎంతోమంది పేద రోగులకు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారని, తమ చిన్నారిని కూడా పెద్ద మనసుతో ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.మా బిడ్డను కాపాడండి. మీ సహాయం మా కుటుంబానికి ప్రాణాధారం అంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

సమయం చాలా తక్కువగా ఉండటంతో దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు మానవతా దృక్పథంతో స్పందించి చిన్నారి చికిత్సకు సహాయం అందించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.సహాయం చేయదలచిన వారు సంప్రదించాల్సిన నంబర్:గూగుల్ పే / ఫోన్ పే : 8309058520

# భీమలింగం ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం





**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:

వలిగొండ మండలం సంగెం గ్రామ సమీపంలోని భీమలింగం ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించారు.భీమలింగేశ్వ ర స్వామి దేవాలయం నిర్మాణం కోసం ఇప్పటికే 2 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని, దేవాలయం నిర్మాణం,సమీపంలో బ్రిడ్జి నిర్మాణం 45 కోట్లు ఆ ప్రాంతం అభివృద్ధి చేసుకోవటానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా సహకరిస్తా అని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెల్లడించారు.భీమలింగేశ్వర స్వామి ఆలయం నిర్మాణం కోసం అధికారులు ప్రణాళికాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.మూసి ప్రక్షాళన చేసి,ఆలయ నిర్మాణం కూడా పూర్తి చేస్తామని అన్నారు.ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చి దిద్దుతామని,అంతకు ముందు స్థానిక నాయకులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు.భీమలింగం కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.చుట్టూ ఉన్న ప్రదేశాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి,ఇరిగేషన్,రెవెన్యూ, అధికారులు,ఆర్కిటెక్ట్ మరియు ఇతర సిబ్బంది,మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ఉచిత వీల్‌చైర్ల పంపిణీ చేసిన బీజేపీ నాయకులు డా. ధరంసోత్ సీతారాం నాయక్..

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 6



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్‌లో మహబూబాబాద్ జిల్లా నాయకులు డాక్టర్ ధరంసోత్ సీతారాం నాయక్, పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సేవ్యా నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వీల్‌చైర్ పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 20 మంది దివ్యాంగులు, వృద్ధులు మరియు నడవలేని అర్హులైన వికలాంగులకు ఉచితంగా వీల్‌చైర్లు అందజేశారు.

ఈ కార్యక్రమానికి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, మాజీ ఎంపీ, బీజేపీ నాయకులు ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్ లు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు వీల్‌చైర్లను పంపిణీ చేశారు. దివ్యాంగుల సంక్షేమం కోసం పనిచేసే సంస్థలు, సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకు రావడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సీతారాం నాయక్ మాట్లాడుతూ. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన దివ్యాంగులు, వృద్ధులకు అవసరమైన సహాయం అందించడం ద్వారా నాకు చాలా సంతృప్తి కలిగించిందని, ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వీల్‌చైర్లు అందుకోవడం ద్వారా లబ్ధిదారులు మరింత స్వతంత్రంగా తమ రోజువారీ కార్యకలాపాలను నిర్వహించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు హథీరాం నాయక్, రాధ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ

**సర్పంచ్ అలివేలు మంగ అధ్యక్షతన మండల స్థాయి అధికారులతో అవగాహన**

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:



బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ అధ్యక్షతన మండల స్థాయి అధికారులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి,మండల తహశీల్దార్,మండల విద్యాధికారి,పంచాయతీ రాజ్ ఏఈ,ఆర్డబ్ల్యుఎస్ ఏఈ,వ్యవసాయ విస్తరణ అధికారి,మండల విద్యుత్ శాఖ ఎల్ఐ,పోలీస్ అధికారులతో...త్రాగునీరు,పారిశుద్ధ్యము,అనారోగ్యము,పంటల మార్పిడి వర్షాభావ పరిస్థితులు,వర్షాకాలంలో ప్రభలే అంటువ్యాధుల నివారణ,వాన నీటి సంరక్షణ,ప్రభుత్వ పాఠశాలల బలోపేతం,ఉపాధి హామీ పనుల నిర్వహణ,ఉపయోగం,దొంగతనాల నివారణ,డ్రగ్స్ నియంత్రణ మొదలగు అంశాలపై అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ,పాలకవర్గ సభ్యులు భాషబోయిన బాల ప్రసాద్,రామిడి కుమార్ రెడ్డి,తోరూపునూరి అశ్విని బాలరాజ్ గౌడ్,దంతూరి రాణి శ్రీనివాస్ గౌడ్,బింగి లావణ్య రమేష్,దొనకొండ శ్రీరాములు,గ్రామ అధికారులు ఉద్యోగులు,మహిళా సంఘం ప్రతినిధులు,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్ శిబిరం ప్రారంభించిన సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:



బీబీనగర్ మండలం కొండమడుగు పిహెచ్సి పరిధిలోని రంగపురం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా '100 రోజుల టీబీ ముక్త్ భారత్ అభియాన్'కార్యక్రమాన్ని ప్రారంభించిన బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బుర్రి సుదర్శన్,డాక్టర్ జి.ఆర్.శ్రావణ్ కుమార్ (ఎంవో), ఝాన్సీ (పిహెచ్ఎన్),శాంతి (ఎస్టిఎల్ఎస్),నటేష్ (ఎస్టిఎల్ఎస్),విజయశ్రీ (ఎంపిహెచ్ఎ-ఎఫ్),కృష్ణవేణి (ఎంపిహెచ్ఎ-ఎఫ్),నర్సయ్య (ల్యాబ్ టెక్నీషియన్),వెంకటరమణ (ఎంపిహెచ్ఎ-ఎం) మరియు సునీత (ఆశా వర్కర్) పాల్గొన్నారు.

# శంకుపర్తి గ్రామస్తుల వినతి -- భూ రికార్డుల్లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలని జనసేన మండల అధ్యక్షుడు చిట్టం మురళికి ఫిర్యాదు

**అనంతగిరి జనసముద్రం :న్యూస్ 07**

అనంతగిరి మండలం గుమ్మకోట పంచాయతీ శంకుపర్తి గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు తమ భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిట్టం మురళికి శనివారం ఫిర్యాదు చేశారు. మండల పర్యటనలో భాగంగా శంకుపర్తి గ్రామ సమీపానికి చేరుకున్న మురళి వాహనాన్ని గ్రామస్తులు ఆపి, తమ సమస్యలను వివరిస్తూ లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు.

గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, గతంలో తమ పూర్వీకుల నుంచి సంక్రమించిన భూములపై కొంతమంది వ్యక్తులు తప్పుడు పత్రాలు, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి యాజమాన్య హక్కులు కలిగి ఉన్నట్లు చూపిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారుల ద్వారా పూర్తి స్థాయి విచారణ చేపట్టి, అక్రమంగా రూపొందించిన పత్రాలను రద్దు చేసి, అసలైన హక్కుదారులకు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు.

వినతిపత్రంలో పేర్కొన్న సర్వే నంబర్లు 14/3, 5-1, 9-





1, 19-2, 11-1, 55, 53-1లకు సంబంధించిన భూములపై వివాదం కొనసాగుతోందని గ్రామస్తులు తెలిపారు. అలాగే సర్వే నంబర్ 28కు చెందిన సన్యాసి కుమారుడు సుర్ర తమ్మయ్య మరణించినప్పటికీ, కొందరు వ్యక్తులు ఆయన ఇంకా జీవించి ఉన్నట్లు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించి రిజిస్ట్రేషన్ ప్రక్రియలు పూర్తి చేసుకున్నారని ఆరోపించారు.

ఇలాంటి చర్యల వల్ల అసలైన భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములపై హక్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి భూ రికార్డులను పరిశీలించి, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

గ్రామస్తుల సమస్యలను శ్రద్ధగా విన్న జనసేన మండల అధ్యక్షుడు చిట్టం మురళి మాట్లాడుతూ, ప్రజల ఆస్తి హక్కులను కాపాడటం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత అని అన్నారు. గ్రామస్తులు సమర్పించిన వినతిపత్రాన్ని సంబంధిత రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భూ రికార్డుల్లో అక్రమాలు జరిగి ఉంటే పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొని తమ సమస్యలను మురళి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామస్తుల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పాలయేకిరిల సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురండి

**•కందుకూరి నాగేశ్వర నాయుడు**

**రామాపురం జనసముద్రం న్యూస్ జూన్ 6**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కందూరి నాగేశ్వర్ నాయుడు ఈరోజు రామాపురం మండలంలో భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో పర్యటించడం జరిగినది రామాపురం మండలంలో రా చ పల్లి గ్రామంలో పాల ఏకిరి కులస్తులను కలవడం జరిగినది ఆయన మాట్లాడుతూ మనవారికి సమస్యలు ఏదైనా ఉంటే నా దృష్టికి తీసుకురావాలని సూచించాడు ఇక్కడున్నటువంటి నిరుపేద కుటుంబాలు వాళ్ల జీవన ఆధారాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు



రామాపురం మండలంలో నాయనవారిపల్లె బీదవాళ్లపల్లె పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఎక్కడ అడిగినా ఏ వరు ఏమి చెప్పినా ప్రతి ఒక్కరూ రెవెన్యూ సమస్యలపై మాకు ఇలా అన్యాయాలు జరుగుతాయని ఆయన దృష్టికి తీసుకు పోయినారు మల్లొకసారి పర్యటించి మీ సమస్యలు వెంటనే తాసిల్దార్ దృష్టికి తీసుకుపోయి పరిష్కరించే దిశగా న్యాయం చేస్తానని వారు వివరించారు దానికి కుల బంధువులు అందరూ కూడా సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాల ఏకిరి సంగం అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు గురిగించుకుంట భాస్కర్ నాయుడు. రామాపురం మండలం తెలుగుదేశం నాయకులు వీరభద్ర దేవస్థానం పాలకమండలి సభ్యులు తిప్పలూరు రమణారావు. అన్నమయ్య జిల్లా జనరల్ సెక్రెటరీ చిట్రాజ్ మల్లికార్జున నాయుడు అన్నమయ్య జిల్లా కార్యదర్శి ప్రేమ సాగర్ నాయుడు కార్పొరేషన్ చైర్మన్ పర్సనల్ సెక్రెటరీ వేణుగోపాల్ నాయుడు కుల పెద్దలు కుల బంధువులు అందరూ పాల్గొన్నారు

# మా నాయకుడు యార్లగడ్డ వెంకట్రావుపై వ్యక్తిగత విమర్శలు మానుకో.. పేర్ని నానికి టీడీపీ నేతల ఘాటు హెచ్చరిక

**•అబద్ధాల రాజకీయాలకు ప్రజలు ఇప్పటికే తీర్పు చెప్పారు.. పేర్ని నానిలో ఇంకా మార్పు రాలేదన్న నాయకులు**

**•గన్నవరం అభివృద్ధి చూసి ఓర్వలేకే విమర్శలు చేస్తున్నారని పేర్ని నానిపై ఫైర్**

**•యార్లగడ్డపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని టీడీపీ నేతల హెచ్చరిక**

**విజయవాడ రూరల్: జన సముద్రం న్యూస్**

గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావుపై వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని చేసిన వ్యాఖ్యలను టీడీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. శనివారం విజయవాడ రూరల్ మండలం నిడమానూరు టీడీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు మాట్లాడుతూ, ప్రజలు వైఎస్సార్సీపీని తిరస్కరించి స్పష్టమైన తీర్పు ఇచ్చినా పేర్ని నానికి ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. అబద్ధాలను పదేపదే చెప్పి నిజాలుగా మార్చే ప్రయత్నాలు ఇక ప్రజలు నమ్మరని



పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు నాయుడిని మహిళలను గౌరవించే నాయకుడిగా ప్రశంసించిన పేర్ని నాని, ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం విమర్శలు చేయడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. క్లస్టర్ ఇంచార్జి గుజ్జర్లపూడి బాబురావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న

అన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రజాసేవ కోసం తన వ్యాపారాలను పక్కనపెట్టి 24 గంటలు ప్రజల మధ్య ఉంటూ గన్నవరం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. మల్లవల్లి ఇండస్ట్రియల్ అభివృద్ధి, గన్నవరం సెంటర్ రోడ్లు, ప్రసాదంపాడు, బుద్ధవరం ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు అందుకు నిదర్శనమని చెప్పారు. ప్రజలు తిరస్కరించిన తర్వాత కూడా వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని, రాజకీయాల్లో హుందాతనం పాటించాలని పేర్ని నానికి సూచించారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సమంజసం కాదని హెచ్చరించారు.

జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పొదిలి లలిత మాట్లాడుతూ, గన్నవరం అభివృద్ధిపై మాట్లాడే ముందు నియోజకవర్గాన్ని సందర్శించి వాస్తవాలు తెలుసుకోవాలని పేర్ని నానికి సూచించారు. యార్లగడ్డ వెంకట్రావు ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామీణ రహదారులు, సీఎంఆర్ఎఫ్, ఎల్వోసీల ద్వారా వైద్య సహాయం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో విశేష కృషి చేస్తున్నారని

అభివృద్ధి కార్యక్రమాలను చూసి విమర్శలు చేయడానికి అంశాలు లేక వ్యక్తిగత ఆరోపణలకు దిగుతున్నారని ఆరోపించారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తున్నారని, సంక్షేమ కార్యక్రమాలు, రోడ్లు, డ్రైనేజీలు, సీఎంఆర్ఎఫ్ సహాయం వంటి ప్రతి అంశంలో ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని అన్నారు. గన్నవరం గురించి మాట్లాడే ముందు నియోజకవర్గానికి వచ్చి అభివృద్ధిని పరిశీలించాలని, వ్యక్తిగత విమర్శలు చేస్తే టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజాస్వామ్యబద్ధంగా తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామవరప్పాడు గ్రామ టీడీపీ అధ్యక్షుడు నాబిగారి కొండయ్య, ప్రసాదంపాడు గ్రామ టీడీపీ అధ్యక్షుడు పోలిశెట్టి వెంకటరమణ, క్లస్టర్ ఇంచార్జీలు కొల్లా ఆనంద్, అడుసుమిల్లి నవీన్, టీడీపీ నాయకులు అద్దేపల్లి సాంబశివ నాగరాజు, బొప్పన హరికృష్ణ, గండికోట సీతయ్య, సర్నాల బాలాజీ, గంపా శ్రీనివాస్ యాదవ్, సొంగా సంతోష్, మండలి రాజేష్ బాబు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు నవ చేతన..

# అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 6 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

పిల్లల్లో పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు, పోషకాహార లోపాలు మరియు అభివృద్ధిలో జాప్యాన్ని ప్రాథమిక దశలోనే గుర్తించి, వారికి సకాలంలో వైద్య, పునరావాస సేవలను అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'నవ చేతన' కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ మేరకు ద్వారకాతిరుమల మండలంలోని పంగిడిగూడెం జడ్పీహెచ్ హైస్కూల్‌లో అంగన్‌వాడీ టీచర్ల కోసం రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. శారద మాట్లాడుతూ.. అత్యాధునిక 'నవ చేతన' ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మొబైల్ యాప్ ద్వారా చిన్నారుల ఆరోగ్య స్థితిని శాస్త్రీయంగా అంచనా వేయవచ్చని తెలిపారు. పుట్టినప్పటి నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లల్లో శరీర కదలికలు, నైపుణ్యం, సృజనాత్మకత, భాషా పరిజ్ఞానం, సామాజిక మరియు



భావోద్వేగ అభివృద్ధిని ఒక సరళమైన చెక్‌లిస్ట్ ద్వారా నిశితంగా పరిశీలించాలని టీచర్లకు సూచించారు. ముఖ్యంగా ఆటిజం మరియు వినికిడి లోపాలను తొలి దశలోనే గుర్తించడం ద్వారా సమర్థవంతమైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆటిజంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన



బాధ్యత అంగన్‌వాడీలదేనని స్పష్టం చేశారు. ఐసీడీఎస్ మరియు ఆరోగ్య శాఖ సంయుక్తంగా అమలు చేస్తున్న ఈ ప్రాజెక్ట్, చిన్నారుల ఆరోగ్య భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ సీడీపీఓ బి. బ్యూలా అధ్యక్షత వహించగా, సూపర్వైజర్లు టీ. మేరీ, కె. మణి, ఎంఎల్‌హెచ్ నవీన మరియు పెద్ద సంఖ్యలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ జన్మదిన వేడుకలు

**•కాంగ్రెస్ పార్టీ నాయకుడు పర్షిక రాజు ఆధ్వర్యంలో**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 6**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాచనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కిష్టాపురం గ్రామాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ నాయకుడు పర్షిక రాజు మాట్లాడుతూ అందరి అభిమాన నాయకుడు జనం గుండెలో నిలిచిపోయిన నాయకుడు నేత పేదల పెన్నిధి అభివృద్ధి ప్రదాత పోరిక బలరాం నాయక్ వేడుకలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచి విధంగా ప్రజలతో మమేకమై ప్రజా బాంధవుడుగా ఉండాలని ఆయన



ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని అ దేవుని ఆశీస్సులు వుండాలని అన్నారు కార్యక్రమానికి విచ్చేసిన కాచనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో ఎస్ కే యూసఫ్, బొమ్మల పాండురాజు ,వార్డు నెంబర్ చింత శ్రీరామ్ ఇరుప వెంకటేశ్వర్లు ,ఇరుప శేఖర్ ,ఏప నాగరాజ్ ,చింత సాయి ,తాటి గణేష్, కల్తీ సంతోష్ ఇరుప రాంప్రసాద్, యువకులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి





**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని ఆలీ నగర్ గ్రామానికి చెందిన శ్యామల రామస్వామి,వయస్సు:80 సంవత్సరాలు,వృత్తి:మేకల కాపరి,అతను శుక్రవారం రోజున రాత్రి 11:30 గంటల సమయంలో మూత్ర విసర్జనకు ఇంటి నుండి బయటకి వెళ్ళి రోడ్డు దాటి మూత్ర విసర్జన తరవాత,తిరిగి ఇంట్లోకి వెళ్లడానికి రోడ్డు దాటుతుండగా,ఇంతలో ఒక వ్యక్తి తన పల్సార్ బైక్ టూ26జ5346 పై జూలూరు వైపు నుండి అలీనగర్ మీదుగా పెద్దగూడెం వైపు వెళ్తూ తన బైక్‌ను అతివేగంతో,అజాగ్రత్తగా,నిర్లక్ష్యంగా నడుపుతూ శ్యామల రామస్వామి ని ఢీకొట్టడంతో,అతనికి రెండు కాలు,ఎడమ చేయి విరిగి చెవిలో నుండి రక్తం వచ్చి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయంలో మృతుడి కుమారుడైన శ్యామల బాలనర్సింహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,మృతదేహాని పోస్ట్ మర్టామ్ కి తరలించి,శవ పరీక్ష అనంతరం మృతదేహాని మృతిని కుటుంభ సభ్యులకు అప్పగించి,కేసు ధర్యాప్తు చేస్తున్నామని భూదాన్ పోచంపల్లి పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ కే.భాస్కర్ రెడ్డి తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**మల్కాజ్‌గిరి , 06 జూన్ (జన సముద్రం న్యూస్ )**

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు శనివారం ఆనంద్‌బాగ్ క్యాంప్ కార్యాలయంలో కాకతీయ నగర్ డివిజన్‌కు చెందిన శెట్టుపల్లి సంయుక్త కు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్ ) నుంచి మంజూరైన రూ.60,000 విలువైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్, బీకే శ్రీను, పిట్టల శ్రీనివాస్, నరసింగరావు, కపిల్, బాలరాజు యాదవ్, శ్రీనివాస్, సంతోష్ రామదాసు, పార్థసారథి, ధరన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నాయకులు మాట్లాడుతూ, అవసరమైన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత



అందించడం ప్రభుత్వం ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి కొనసాగిస్తామని తెలిపారు.

# రైతన్నకు విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందించాలి : చెట్టుపెల్లి నాగేశ్వరరావు.

**పినపాక నియోజకవర్గం ప్రతినిధి ,జన సముద్రం న్యూస్ , జూన్ 06.**

అఖిల భారత ఐక్య రైతు సంఘం పినపాక మండల నాయకులు చెట్టుపెల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం రైతాంగానికి అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఉచితంగా అందించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం పినపాక మండల నాయకులు చెట్టుపెల్లి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంపై శనివారం పినపాక మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి రైతులు పంటలు పండిస్తే పంట చేతికొచ్చే వరకు గ్యారెంటీ లేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అతివృష్టి, అనావృష్టి, తెగుళ్ళ బారి నుండి పంటను కాపాడుకొని అధిక, వ్యయప్రయాసాలకు ఓర్చి పంటను పండిస్తే పంట చేతికి వచ్చే సమయానికి సరైన గిట్టుబాటు ధరలు ఉండడం లేదన్నారు. దీనివల్ల రైతాంగం అప్పుల పాలై ఇబ్బందులు పడుతున్నారన్నారు. బడా పారిశ్రామిక వేత్తలకు వేల కోట్ల రూపాయలు సబ్సిడీ ఇచ్చే కేంద్ర ప్రభుత్వం రైతాంగం పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు రైతాంగ




సమస్యలపై దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించాలన్నారు. రైతాంగానికి అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పరుగు మందులు ఉచితంగా అందించాలని, నకిలీ విత్తనాలు అరికట్టాలని, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై అందించాలని, స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం రైతాంగని గిట్టుబాటు ధరలు కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బట్ట. అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి విరాళం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 6 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి శనివారం ద్వారకాతిరుమల వాస్తవ్యులు చిన్న వెంకన్న దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు కంపసాటి నాగ సీత రామకృష్ణ వారి మనుమరాలు జోనుబోయిన ఈష కెనడా పేరున కుటుంబ సభ్యులు రూ.1,00,116/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఏఈవో మెట్టపల్లి దుర్గారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి

చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం జూన్ 6, 1674న రాయగడ కోటలోజరిగింది . క్యాలెండర్‌కు నాంది పలికింది ఈ చారిత్రాత్మక సంఘటన సార్వభౌమ మరాఠా సామ్రాజ్యాన్ని (హిందవీ స్వరాజ్యం) స్థాపించింది మరియు శివ రాజ్యభిషేక శాకా .పట్టాభిషేక కార్యక్రమంతేదీ: జూన్ 6, 1674, ఇది హిందూ క్యాలెండర్‌లోని జ్యేష్ఠ మాసంలోని 13వ రోజు (త్రయోదశి)కి అనుగుణంగా ఉంటుంది.ప్రదేశం: రాయగడ్ కోట, మహారాష్ట్ర.పురోహితుడు: వారణాసికి చెందిన ప్రఖ్యాత పండితుడు, గగ భట్టగా సుపరిచితుడైన విశ్వేశ్వర్ ఈ విస్తృతమైన వైదిక కర్మకాండలను నిర్వహించారు.బిరుదు: శివాజీకి అధికారికంగా "క్షత్రియ కులవంతాస్ ఛత్రపతి రాజే శివాజీ" అనే అత్యున్నత బిరుదుతో పట్టాభిషేకం చేసి, సత్కరించారు.కీలక ముఖ్యాంశాలు ం సంప్రదాయాలువిధానం: పట్టాభిషేకం జరగడానికి



ముందు, శివాజీ తన రాజ క్షత్రియ హోదాను పటిష్టం చేసుకోవడానికి ఉపనయనం (జంధ్యం) ధరించారు. ఆ తర్వాత ఆయన భారతదేశంలోని నదుల నుండి సేకరించిన పవిత్ర జలాలతో ఆచార స్నానాలు చేశారు.సార్వభౌమాధికారం: ఈ అధికారిక, స్వతంత్ర పట్టాభిషేకాన్ని నిర్వహించడం ద్వారా, శివాజీ మొఘల్ అధికారాన్ని బహిరంగంగా సవాలు చేసి, ధిక్కరించి, సంపూర్ణ సార్వభౌమాధికారాన్ని ప్రకటించారు.వేడుకలు: ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం సాంప్రదాయ క్యాలెండర్



తేదీ అయిన శివరాజ్యభిషేక్ దినోత్సవం లేదా హిందూ సామ్రాజ్య దివస్‌గారాయగడ్ కోటలో అత్యంత వైభవంగా జరుపుకుంటారు.ఈ కార్యక్రమం లో మెదక్ జిల్లా బజరంగ్ దళ్ సంయోజక్ నాగరాజు గ్రామ సర్పంచ్ శ్రీధర్ ఉపసర్పంచ్ స్వామి ఉల్లితిమ్మాయిపల్లి సర్పంచ్ సత్యనారాయణ వార్డ్ మెంబర్ రేణుక రమేష్ శ్రీనివాస్ చిక్కుడు మహేష్ ఉప మండల ప్రముఖ్ బీజేపీ నాయకులు భాస్కర్ ఎల్లం మైసయ్య నవీన్ తదితరులు పాల్గొన్నారు

# జనసేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**జనసముద్రం న్యూస్/ మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**

ఘట్కేసర్:-బీబీనగర్ ఎయిమ్స్ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి శనివారం రోజున మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డిని కలిశారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేంద్రమంత్రి వారికి శాలువా కప్పి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న సుదర్శన్ రెడ్డి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ప్రజల మధ్య నిరంతరం ఉంటూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆయనకు మంచి భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొని ఏనుగు సుదర్శన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





# జాఫర్ పల్లిలో గ్రామసభకు హాజరైన జిల్లా కలెక్టర్



**95 న్యూస్ పరిగి**

పరిగి మండలం జాఫర్ పల్లి గ్రామంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంలో గ్రామ సర్పంచ్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామసభకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి హాజరై గ్రామ ప్రజలకు సందేశం ఇచ్చారు.గ్రామ అభివృద్ధి తదితర అంశాలపై కలెక్టర్ కు సర్పంచ్ తెలిపారు.ఈ సమావేశంలో తహసిల్దార్ వెంకటేశ్వరి,ఎంపీడీవో,ఎంపీవో,బీసీ రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ ప్రసాద్, ఉప సర్పంచ్ అంజయ్య,వార్డ్ మెంబర్స్ ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వార్డులో ఏ సమస్య ఉన్న వెంటనే పరిష్కరిస్తా..!

**2వ వార్డ్ కౌన్సిలర్ ఆరిఫ్ పటేల్**





పరిగి మున్సిపల్ 2 వార్డ్ మల్లెమోని గూడ గ్రామంలో శనివారం ప్రజా పాలన ప్రగతి-ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామ వార్డు సభ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ వాడు సభ నిర్వహించారు.గ్రామ ప్రజలకు శానిటైజింగ్ సమస్యలు, విద్యుత్,విధి దీపాలు, మోరీలు, నాళాలు, సమస్యలు నా దృష్టికి తీసుకురావాలని మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్, కమిషనర్ మల్లేష్ తెలిపారు.
నా దృష్టికి ఏ సమస్య వచ్చిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించడానికి ఎల్లప్పుడు కృషి చేస్తానని కౌన్సిలర్ ఆరిఫ్ పటేల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డుతో భద్రాచలం ఐటిడిఏ ఖ్యాతి దేశవ్యాప్తంగా విస్తరించింది: ఆర్సీవో అరుణకుమారి

భద్రాచలం ఐటిడిఏకు జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక అవార్డు లభించడం వెనుక ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ కృషి ఎంతో ఉందని ఆర్సీవో గురుకులం అరుణకుమారి అన్నారు. శనివారం భద్రాచలం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా గురుకుల కళాశాలలు, ఈఎంఆర్ఎస్ పాఠశాలల ప్రిన్సిపాళ్లు ప్రాజెక్టు అధికారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ, గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి, గిరిజన సంక్షేమం కోసం బి. రాహుల్ విశేషంగా కృషి చేసి భద్రాచలం ఐటిడిఏకు జాతీయ గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. భవిష్యత్తులోనూ

# వివాహోత్సవ వేడుకలు



నిన్నటి రోజున మాజీ డిప్యూటీ స్పీకర్ మరియు సికింద్రాబాద్ కాన్స్టెన్సీ ఎమ్మెల్యే శ్రీ తీగుల పద్మారావు గౌడ్ అన్న గారి వివాహోత్సవ వేడుకలు పద్మారావు గౌడ్ అన్న గారి ఇంట్లో అంగరంగ వైభవంగా జరిగింది.
ఈ కార్యక్రమంలో అందరు కుటుంబ సభ్యులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.
ఈ కార్యక్రమంలో శ్రీ విరాట్ విశ్వకర్మ పరిరక్షణ సమితి అధ్యక్షుడు దీ=హా సీనియర్ నాయకులు శ్రీ వేములవాడ మహాత్మ చారి, ~ాజీ కన్స్ట్రక్షన్ బెన్నీ భాయ్, గరికపోగుల చంద్రశేఖర్ గారు, నవీన్ చారి, మార్రిపెల్లి రవి, వినోద్, రాజేష్, జియా భాయ్, అజ్గర్ అలీ, సద్దాం మరియు ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.

## సురక్ష మిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్





సమాజ భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పరిగి పట్టణంలో నిర్వహించిన "సురక్ష మిత్ర" కార్యక్రమం ప్రారంభోత్సవానికి పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ ,జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే సురక్ష మిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ... జిల్లాలోనే మొట్ట మొదటిసారిగా పరిగి పట్టణంలో సురక్ష మిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని ఇందుకు ప్రత్యేక కృషి చేసిన జిల్లా ఎస్పీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహిళలు, విద్యార్థులు, చిన్నారులు సురక్షితంగా ఉండేందుకు ప్రభుత్వం పోలీసు శాఖ చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అప్పుడే మహిళలు, చిన్నారులు, విద్యార్థుల భద్రతను సమర్థవంతంగా కాపాడగలమని పేర్కొన్నారు.
సమాజంలో జరిగే చిన్న చిన్న తప్పులను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. చిన్న పొరపాట్లను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో అవి పెద్ద సమస్యలుగా మారే ప్రమాదం ఉందన్నారు.సమాజం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కుదుముల రజిత వెంకటేష్,వైస్ చైర్మన్ హనుమంతు కమల్, మండల అధ్యక్షుడు జివెంకట్ రాములు, పట్టణ అధ్యక్షులు జి.రామకృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లేష్,తహసిల్దార్ వెంకటేశ్వరి,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ అయూబ్, కౌన్సిలర్లు,వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఆకలితో ఉన్న వారికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రిపోర్టర్ శివ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మే 06**



మల్కాజిగిరి: మానవసేవే మాధవసేవ అనే స్ఫూర్తితో సమాజ సేవలో ముందుండే మల్కాజిగిరి రిపోర్టర్ శివ యాదవ్ తన జన్మదిన వేడుకలను ఈ ఏడాది కూడా అనాథ పిల్లల మధ్య ఘనంగా నిర్వహించారు.గత ఐదు సంవత్సరాలుగా తన పుట్టినరోజు సందర్భంగా అనాథలకు సేవ చేయడం ఆనవాయితీగా కొనసాగిస్తున్న శివ యాదవ్, ఈ సందర్భంగా స్థానిక మాతృ ఫౌండేషన్ అనాథాశ్రమంలోని చిన్నారులకు ఫుడ్ ప్యాకెట్లు, స్నాక్స్ పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా అనాథాశ్రమంలోని పిల్లలు శివ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో కూడా తమకు ఇదే విధంగా సహకారం అందించాలని కోరారు. దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ మీ వెంట ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం అక్కడ సమీపంలో ఉన్న ప్రభుత్వ బాలికల వసతి గృహంలోని విద్యార్థినులకు కూడా స్నాక్స్ మరియు ఫుడ్ ప్యాకెట్లు పంపిణీ చేసి తన సేవా కార్యక్రమాన్ని కొనసాగించారు.సమాజ సేవతో పాటు రిపోర్టర్‌గా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజలకు సేవలందిస్తున్న శివ యాదవ్ సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.

# అనాథ చిన్నారులతో జన్మదిన వేడుకలు జరుపుకున్న శివ యాదవ్

**మల్కాజ్‌గిరి 06 జూన్ (జనసముద్రం న్యూస్):**



తన పుట్టినరోజును సేవా కార్యక్రమంగా నిర్వహిస్తూ మల్కాజిగిరి రిపోర్టర్ శివ యాదవ్ మరోసారి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. స్థానిక మాతృ ఫౌండేషన్ అనాథాశ్రమంలోని పిల్లలకు ఆహార ప్యాకెట్లు, స్నాక్స్ పంపిణీ చేసి వారి ఆనందంలో భాగస్వాములయ్యారు.
గత ఐదేళ్లుగా పుట్టినరోజు వేడుకలను నిరాడంబరంగా నిర్వహిస్తూ, అవసరమైన వారికి సహాయం అందించడం తన ఆనవాయితీగా కొనసాగిస్తున్నట్లు శివ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా అనాథాశ్రమంలోని చిన్నారులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.
అనంతరం సమీప ప్రభుత్వ బాలికల హాస్టల్‌లోని విద్యార్థినులకు కూడా ఆహార ప్యాకెట్లు, స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు, సామాజిక కార్యకర్తలు అభినందించారు.

# పుంగనూరు సుగాలిమిట్టపై ఎదురెదురు ఢీకొన్న లారీలు దగ్ధం



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 6 జూన్ :-**



అన్నమయ్య జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ముంబై టు చెన్నై జాతీయ రహదారి పుంగనూరు మండలం సుగాలి మిట్టపై శుక్రవారం రాత్రి రెండు లారీలు ఎదురెదురు ఢీకొని దత్తమయ్యాయి. ప్రమాదంలో పెద్ద లారీ, చిన్నలారీ పూర్తిగా కాలిపోవడంతో పెద్ద లారీలో ఉన్న చెన్నై పీరియంకు చెందిన హయత్ భాష కుమారుడు సయ్యద్ అలీ39 తీవ్రంగాగాయపడగా, స్థానికులు బాధితులని మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## డీఎస్సీపై ఎవరికి ఎలాంటి అనుమానాలు ఉన్నా రండి.. స్పష్టంగా వివరిస్తాం : కోన శశిధర్

**నెల్లూరు, జూన్ 6, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
జీవో-77పై అనేక విమర్శలు చేస్తున్నారు.డీఎస్సీపై ఇటీవల అన్ని వివరాలతో ప్రకటన కూడా ఇచ్చాం, డీఎస్సీలో ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించలేదు.
కాల్ లెటర్ వచ్చినా సెలెక్ట్ కాకపోయేందుకు కారణాలు ఉంటాయి.. వచ్చింది వెరిఫికేషన్ కాల్ లెటర్ మాత్రమే అని తెలుసుకోవాలి.
ఉద్యోగం ఇచ్చే విషయంలో ఒక్క తప్పు కూడా జరగలేదు. హారిజంటల్ రిజర్వేషన్ అనేది ఫిక్స్ కాదని గ్రహించాలి. హారిజంటల్ రిజర్వేషన్ అర్థం కాకపోవడం వల్లే అపోహలు పెంచుకుంటున్నారు.
26 కేసుల్లోనూ ఇలాంటివే చెప్తున్నారు, ఎక్కడా తప్పు జరగలేదు. ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు.

## నెర్రి కాలవను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ.

**నెల్లూరు, జూన్6, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
ఉమ్మడి నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట పట్టణ సమీపంలోని నెర్రికాలువను శనివారం శాసనసభ్యురాలు డా. నెలవల విజయశ్రీ సంబంధిత ప్రభుత్వ అధికారులతో కలిసి సందర్శించి,కాలువ ప్రస్తుత పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
ఈ సందర్భంగా కాలువ నిర్వహణ, నీటి ప్రవాహం, పరిసర ప్రాంతాల పరిస్థితులు మరియు ప్రజలకు ఎదురవుతున్న సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించి, అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే విజయ శ్రీ ఆదేశించారు.



అనంతరం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## అన్నమేడు రైల్వే బ్రిడ్జి కింద గుర్తు తెలియని మృతదేహం.

**నెల్లూరు, జూన్ 6, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
ఉమ్మడి నెల్లూరు జిల్లా జిల్లా నాయుడుపేట మండలం కోటకి వెళ్లే మార్గాన పక్కనే ఉన్న రైల్వే బ్రిడ్జి కింద ఓ గుర్తుతెలియని మృతదేహం మరియు ఉండటంతో అక్కడ పనిచేస్తున్న కొంతమంది వ్యక్తులు గుర్తించడం జరిగింది.
వివరాలకు వెళ్తే నాయుడుపేట స్వర్ణముఖి రైల్వే రైల్వే బ్రిడ్జి పనులు చేస్తున్న కొంతమంది కార్మికులు శనివారం ఉదయం పనులకు వెళ్లడంతో చేస్తుండగా అక్కడ ఉన్న పక్కన ఇసుకలో బట్టలు లేకుండా ఓ గుర్తు తెలియని మృతదేహం కనిపించడం ఆశ్చర్యంగా మారింది.

## .కొయ్యలగూడెం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పరింపూడి లో తనిఖీ చేసిన విద్యాశాఖాధికారిణి ఎమ్. వెంకట లక్ష్మమ్మ



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, జూన్ 06,**
పోలవరం నియోజకవర్గం, ఏలూరు జిల్లా విద్యాశాఖాధి కారిణి ఎమ్. వెంకట లక్ష్మమ్మ ఈరోజు ఎఫ్ ఎల్ ఎన్ క్రమంలో భాగంగా కొయ్యలగూడెం మండలం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పరింపూడి నందు జరుగుతున్న జ్ఞాన ప్రకాష్ - 3వ సంవత్సరం శిక్షణా తరగతులను ఆకస్మికంగా సందర్శించి ఉపాధ్యాయుల శిక్షణా కేంద్రంలో ఏర్పాట్లు, భోజన సదుపాయంపై తనిఖీ తోపాటు శిక్షణ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని విద్యార్థులకు విద్యాబోధన చేయు సమయంలో జ్ఞాన ప్రకాష్ శిక్షణ ఏ విధంగా ఉపయోగపడుతుంది అనే విషయంపై డి ఆర్ పి (జిల్లా రిసోర్స్ పర్సన్) లు మరియు ఉపాధ్యాయులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. అంతేకాకుండా శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశము విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని, ప్రభుత్వ పాఠశాలలలో చేరుటకు విద్యార్థులను ఆకర్షించే విధంగా కృత్యాధార బోధన జరగాలని, ప్రతి విద్యార్థి కనీస సామర్థ్యాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ఆరు రోజులు శిక్షణ తరగతులు నేర్చుకున్న ప్రతి విషయాన్ని, కృత్యాన్ని పాఠశాలలలో అమలు చేయాలని బుట్టాయిగూడెం, పోలవరం, కొయ్యలగూడెం మండలాల నుండి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు.
అనంతరం ఉపాధ్యాయులందరితో కలిసి భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి జె. సురేష్ బాబు, మండల విద్యాశాఖాధికారి-2 సిహెచ్ వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, డి ఆర్ పి లు కె. వర ప్రసాద్, ఆర్ వి .రమణ, కె. రాంకుమార్, ఎండి. ముషబ్బర్, జె.నవీన్ కుమార్, బి. మహేంద్ర, వి.సీతారత్నం, బి. మణికంఠ మరియు కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం, పోలవరం మండల సిఆర్పిలు రమణ, లక్ష్మి, ధనలక్ష్మి, రాజు, సూరిబాబు, దిలీప్ లు పాల్గొన్నారు.

## గోవింద నామస్మరణతో మార్మోగిన చిన్న వెంకన్న క్షేత్రం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూన్ 6 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది. స్వామివారికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే క్షేత్ర పరిసరాలు గోవింద నామస్మరణతో మారుమోగాయి.
భక్తుల రద్దీ కారణంగా తూర్పు రాజగోపురం, అనివేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్‌లు కిక్కిరిసిపోయాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. ప్రసాదం కౌంటర్లు, కళ్యాణ కట్ట , ఉచిత ప్రసాద వితరణ కేంద్రాల వద్ద భక్తుల రద్దీ పెరిగింది.
వృద్ధులకు, దివ్యాంగులకు ప్రత్యేక క్యూలైన్ల ద్వారా దర్శనం కల్పించారు. స్థానికులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశారు.క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు ,సిబ్బంది ఎప్పటికప్పుడు త్రాగునీరు, వడ జావా అందజేశారు.నిత్య అన్నదాన పథకంలో వేలాదిమంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయంలో జరిగిన శ్రీవారి నిత్య కల్యాణంలో 129 జంటలు పాల్గొన్నారు.ఆలయ కార్యనిర్వాహణ అధికారి వి. త్రినాథరావు అన్ని విభాగాల పర్యవేక్షించారు.
భక్తులకు అసౌకర్యం కలగకుండా సిబ్బందికి ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేశారు. ఇంజనీరింగ్




విభాగం అధికారులు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.

## నేడు వాసిరెడ్డి సీతాదేవి 'మట్టిమనిషి' నవల నాటక ప్రదర్శన

**నెల్లూరు, జూన్ 06 : జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
ప్రముఖ రచయిత్రి డా. వాసిరెడ్డి సీతాదేవి రచించిన ప్రసిద్ధనవల'మట్టిమనిషి' ఆధారంగా రూపొందించిన నాటకాన్ని ఈ నెల 7వ తేదీ ఆదివారం సాయంత్రం 5.45 గంటలకు నెల్లూరులోని కస్తూరిబా కళాక్షేత్రంలో ఘనంగా ప్రదర్శించనున్నారని వ్యవసాయ శాఖ జేడి సత్యవాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ నాటక ప్రదర్శనను ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షులు మరియు నాటక నిర్వహణ కమిటీ కన్వీనర్ చిరసాని సదా కోటిరెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్నారు.
అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ప్రధాన కార్యదర్శి, ప్రముఖ నాటక రచయిత శ్రీ వల్లూరు శివప్రసాద్ ఈ నవలను నాటక రూపంలోకి మలచగా, ప్రముఖ దర్శకుడు శ్రీ ఎస్.ఎం. బాషా దర్శకత్వం వహించారు.

**నాటక విశిష్టత**
తెలుగు సాహిత్యంలో అత్యంత ప్రాముఖ్యత పొందిన రచనల్లో 'మట్టిమనిషి' ఒకటి. "మాస్టర్ పీసెస్ ఆఫ్ ఇండియన్ లిటరేచర్"లో చోటు దక్కించుకున్న ఈ నవల, మట్టికీ మనిషికీ మధ్య ఉన్న అనుబంధాన్ని, భూమిని వ్యాపార వస్తువుగా మార్చిన సమాజపు పరిణామాలను హృద్యంగా ఆవిష్కరిస్తుంది. రైతు జీవన విలువలను ప్రతిబింబించే ఈ నాటకం నేటి సమాజానికి ఆలోచనాత్మక సందేశాన్ని అందిస్తుంది.
ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన సుమారు 50 మంది నటీనటులు, సాంకేతిక నిపుణులతో మూడున్నర గంటల నిడివి గల ఈ నాటకం రూపొందించబడింది. ఇప్పటికే హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, తెనాలి, ఏలూరు, విశాఖపట్నం, కాకినాడ తదితర నగరాల్లో విజయవంతంగా ప్రదర్శితమై ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది.
ఈ నాటకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక మరియు సాంస్కృతిక సమితి, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ సహకారంతో, ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం నెల్లూరు జిల్లా శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మిత్ర క్రియేషన్స్, హైదరాబాద్ ప్రదర్శిస్తోంది.
స్థానిక కళా, సాహిత్య సంస్థలు, నాటకాభిమానులు ఈ కార్యక్రమానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు నాటక రచయిత వల్లూరు శివప్రసాద్ మరియు నిర్వహణ కమిటీ కన్వీనర్ చిరసాని సదా కోటిరెడ్డి తెలిపారు.
నెల్లూరులో జరగనున్న ఈ ప్రతిష్టాత్మక 'మట్టిమనిషి' నాటక ప్రదర్శనకు నాటకాభిమానులు, సాహితీ ప్రియులు, ప్రజలు, రైతు సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## ఎన్‌టీఏ వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి. ఎస్ఎఫ్ఐ , ఏఐఎస్ఎఫ్ , డివైఎఫ్ఐ

**నెల్లూరు,జూన్ 06, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, డివైఎఫ్ఐ, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరులోని విఆర్సి సెంటర్ వద్ద నీట్ పరీక్ష పత్రం లీకేజీ సంబంధించి నీట్ పరీక్ష నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) వరుస వైఫల్యాలు, నీట్ పరీక్ష పేపర్ లీక్, యూజీసీ-నెట్ దరఖాస్తుల నిర్వహణలో జరిగిన అవకతవకలు, సీబీఎస్ఈ పరీక్షల మూల్యాంకనంలో లోపాలు, సీయూఈటీ-యూజీ పరీక్షలను చివరి నిమిషంలో రద్దు చేయడం వంటి ఘటనలకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది.
ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వెన్నె నరేంద్ర,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బి.పి.నరసింహ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. దేశంలో ఉన్నత విద్య ప్రవేశాలు, జాతీయ స్థాయి పోటీ పరీక్షల నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తున్న ఎన్‌టీఏ పూర్తిగా విఫలమైందని అన్నారు. గత కొన్నేళ్లుగా నీట్, యూజీసీ-నెట్, సీయూఈటీ వంటి పరీక్షల




నిర్వహణలోవరుసగాలోపాలుబయటపడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సంస్కరణలు చేపట్టకుండా విద్యార్థులను అయోమయానికి గురి చేస్తోందన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీక్ ఘటన దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగించిందని, అయినప్పటికీ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.
యూజీసీ-నెట్ దరఖాస్తుల ప్రక్రియలో సాంకేతిక సమస్యలు, పరీక్షల నిర్వహణలో గందరగోళం, సీబీఎస్ఈ మూల్యాంకనంలో వచ్చిన ఫిర్యాదులు, సీయూఈటీ-యూజీ పరీక్షలను చివరి నిమిషంలో రద్దు చేయడం వంటి చర్యలు విద్యార్థుల మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపాయని అన్నారు. విద్యను హక్కుగా కాకుండా నిర్లక్ష్యంగా చూస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే ఈ పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు.
విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలంటే ఎన్‌టీఏ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలని, పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచాలని, వైఫల్యాలకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నీటి పరీక్ష పత్రం నీ ఘటనపై ఏ విధమైనటువంటి స్పందన చూపించకపోవడం సిగ్గుచేటని ఇప్పటికైనా నిమ్మకు నేరెత్తినట్టు విధంగా వ్యవహరించకుండా విద్యార్థి లోకం పట్ల బాధ్యతతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నీటి పరీక్ష పేపర్ లీక్ పై ప్రత్యేక దృష్టి సాధించాలని వెంటనే ఒక ఘటనపై స్పందించి నీటి పరీక్ష రాసిన విద్యార్థులకు భరోసా ఇవ్వాలని కోరుతున్నామన్నారు.
ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శివం, యస్దాని, సోహిల్, మౌళి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర , దివేష్ , అమర్ తదితరులు పాల్గొన్నారు.

## మూలాపేట డీఎస్ఆర్ హైస్కూల్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ







**నెల్లూరు, జూన్ 6: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
నెల్లూరు నగరంలోని మూలాపేటలో డీఎస్ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్న డీఎస్ఆర్ హైస్కూల్ నిర్మాణ పనులను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శనివారం పరిశీలించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గతంలో శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక వసతులతో కూడిన విద్యాలయాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఇప్పటికే నెల్లూరులోని వీఆర్ హైస్కూల్‌ను సిఎస్ఆర్ నిధులతో అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు.
అదే స్ఫూర్తితో మూలాపేట డీఎస్ఆర్ హైస్కూల్‌ను కూడాఅత్యాధునికసౌకర్యాలతో రూపుదిద్దుతున్నామని చెప్పారు. విద్యార్థులకు అవసరమైన ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథమెటిక్స్, ఇంగ్లీష్, కంప్యూటర్, రోబోటిక్స్ ల్యాబ్‌లతో పాటు క్రీడా సదుపాయాలు కల్పించేలా ప్రణాళికాబద్ధంగా పనులు జరుగుతున్నాయని వివరించారు.
డీఎస్ఆర్ గ్రూప్ చైర్మన్ సుధాకర్ రెడ్డి పాఠశాల అభివృద్ధికిముందుకురావడంఅభినందనీయమన్నారు. సుమారు రూ.20 కోట్ల వ్యయంతో పలు దశల్లో చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో తొలి దశ పనులు వేగంగా పూర్తవుతున్నాయని తెలిపారు.
నెల్లూరులోని పలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, దాతలు ముందుకు రావడం సంతోషకరమన్నారు. డీఎస్ఆర్ హైస్కూల్ నిర్మాణం పూర్తయిన తర్వాత రాష్ట్రానికే ఆదర్శ పాఠశాలగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
**ఈ సందర్భంగా డీఎస్ఆర్ గ్రూప్ యాజమాన్యానికి మంత్రి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.**
డి ఎస్ ఆర్ గ్రూపు సంస్థల అధినేత సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి నారాయణ గారి సూచనల మేరకు అత్యాధునిక సౌకర్యాలతో డి ఎస్ ఆర్ హైస్కూల్ ను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. అద్భుతమైన ప్లేగ్రౌండ్, మినరల్ వాటర్ సౌకర్యం, విద్యార్థులు అస్వస్థతకు గురైనప్పుడు ఫస్ట్ ఎయిడ్ చేసేందుకు ప్రత్యేక గదిని కూడా నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు, స్టాఫ్ కు ప్రత్యేక క్వార్టర్స్ కూడా నిర్మిస్తున్నట్లు చెప్పారు. మూలపేట స్కూల్ తో ఉన్న ప్రత్యేక అనుబంధంతో ఈ పాఠశాలను ఎంపిక చేసుకుని అభివృద్ధి చేసినట్లు చెప్పారు. మంత్రి గారికి ఇచ్చిన మాట మేరకు అది తక్కువ కాలంలోనే ఈ పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు చెప్పారు. అన్ని రకాల ల్యాబ్స్, 14 రకాల క్లాస్ రూమ్స్, పూర్తిస్థాయిలో కంప్యూటర్స్, ఫర్నిచర్ ఏర్పాటుచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేసినట్లు చెప్పారు.
మంత్రి వెంట మేయర్ సుజాత, డీఈఓ ఆర్ బాలాజీ రావు, స్థానిక నేతలు ఉన్నారు.

## పుస్తక పఠనంతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు: ఎం.ఈ.ఓ. సత్యనారాయణ.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూన్ 6 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ద్వారకాతిరుమల శాఖా గ్రంధాలయంలో గత 40 రోజులుగా నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు శనివారం ఘనంగా ముగిసింది. ఈ ముగింపు మరియు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ద్వారకాతిరుమల మండల ప్రధాన విద్యాధికారి ఎంఈఓ సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ. సత్యనారాయణ మాట్లాడుతూ.. నేటి తరుణంలో విద్యార్థులకు పుస్తక పఠనం ఎంతో అవసరమని, మొబైల్ ఫోన్ల వాడకాన్ని తగ్గించి, పుస్తకాలతో స్నేహం చేయడం



ద్వారాజ్ఞానాన్నిపెంపొందించుకోవాలనిసూచించారు. ఏప్రిల్ 28న ప్రారంభమైన ఈ సమ్మర్ క్యాంపు జూన్ 6 వరకు 40 రోజుల పాటు ఉత్సాహంగా కొనసాగింది. విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు క్యారమ్స్, క్విజ్, వ్యాసరచన, డ్రాయింగ్, డిబేట్, డాన్స్ మరియు పేపర్ క్రాఫ్ట్ వంటి అనేక విజ్ఞాన, వినోదాత్మక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు రామాయణం కేశవాచారి ఆర్థిక సహకారంతో సర్టిఫికెట్లు, మెడల్స్ మరియు బహుమతులను అందజేశారు.వివిధ పాఠశాలలకు చెందిన 50 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎన్.సి.హెచ్. రామకృష్ణ, శ్రీను మాస్టర్, షబ్బీర్, రాజేశ్వరి మరియు పలువురు పాఠకులు పాల్గొన్నారు.

## భూ పోరాటాల యోధుడు, సిపిఐ అగ్రనేత కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు



**గన్నవరం జన సముద్రం న్యూస్**

భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్ధండులు, నిరంతరం శ్రమజీవుల కోసం, భూ పోరాటాల కోసం పరితపించిన గొప్ప నాయకుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు అని ఎస్టియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు గన్నవరం సిపిఐ కార్యవర్గ సభ్యులు పెద్దు వెంకటరత్నం అన్నారు. శనివారం గన్నవరం సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ చంద్ర రాజేశ్వరవు 112 వ జయంతీ కార్యక్రమం జరిగింది.

**ఈ సందర్భంగా పెద్దు వెంకటరత్నం మాట్లాడుతూ**

కమ్యూనిస్టు ఉద్యమంలో ధ్రువతారగా, భూమి కోసంబతుకు కోసం పోరాటాలు చేసిన యోధుడిగా ఆయన చరిత్ర సృష్టించారు. అణగారిన వర్గాల హక్కుల కోసం, నిరుపేదల ఆశాదీపంగా ఆయన నిలిచారు. అన్యాయాన్ని ఎదిరించడంలో, అధికారం ముందు తలవంచని రాజేశ్వరవు వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శం అన్నారు.“నేడు మనం చేస్తున్న ప్రజా పోరాటాలకు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు జీవితం గొప్ప స్ఫూర్తి. ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి“ అని పిలుపునిచ్చారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, సమానత్వం కోసం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడాలని సూచించారు.తోలుతా చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి నూతక్కి రామ్మోహనరావు, సహాయ కార్యదర్శి చాగంటిపాటి అవెంకటేశ్వరవు, కార్యవర్గ సభ్యులు కట్టవరపు విజయరావు,కట్టవరపు మోహనరావు,, చాగంటిపాటి భవాని ప్రసాద్, రాంబాబు,రమేష్ సూరిబాబు, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి: విశ్రాంత న్యాయమూర్తి పి.జయబాబు





**గన్నవరం:ముస్తాబాద్, జన సముద్రం న్యూస్**

విద్యార్థులు తమ ఖాళీ సమయాన్ని గ్రంథాలయాల్లో పుస్తకాలు చదవడానికి కేటాయించాలని, తద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విశ్రాంత న్యాయమూర్తి పి.జయబాబు సూచించారు.

ముస్తాబాద్ శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన 40 రోజుల 'వేసవి విజ్ఞాన శిబిరం' ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాము కూడా చిన్నతనంలో గ్రంథాలయానికి క్రమం తప్పకుండా వచ్చి పుస్తకాలు చదవడం వల్లే నేడు ఉన్నత శిఖరాలకు చేరుకోగలిగామని గుర్తుచేశారు. నేటి గ్రంథాలయాల్లో పుస్తకాలతో పాటు కంప్యూటర్లు, ఇంటర్నెట్, టీవీ వంటి ఆధునిక వసతులు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ పెద్ద పాలడుగు మల్లికార్జునరావు మాట్లాడుతూ, గ్రంథాలయానికి రావడం విద్యార్థులు ఒక అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. 40 రోజుల పాటు విజ్ఞాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన లైబ్రేరియన్ జ్యోతికుమారిని

**ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.**

శ్రీ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, చిన్నతనం నుంచి గ్రంథాలయాల్లో వార్తాపత్రికలు, పుస్తకాలు చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు తాము 40 రోజులలో నేర్చుకున్న అంశాలను సభికులకు వివరించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమ ముగింపు సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జ్యోతికుమారి, కళ్యాణి, కృష్ణకుమారి, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి విరాళం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూన్ 6 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి శనివారం విసాకోడేరు వాస్తవ్యులు నామన సుధ కుటుంబ సభ్యులు రూ.1,00,116/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఏఈవో మెట్టపల్లి దుర్గారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

## మంజుల వెంకటేశ్వర్లు కి ధన్యవాదాలు తెలియజేసిన 13వ వార్డు టీడీపీ కార్యకర్తలు




**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, జూన్ 6 ;**

ఈ సంవత్సరం ఎండలు తీవ్రంగా ఉండటం వల్ల ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి పుట్టినరోజు సందర్భంగా మాచర్ల పట్టణంలో గత 45 రోజుల నుంచి బాటసారులకు చల్లటి నీళ్లు అందిస్తున్న మంజుల వెంకటేశ్వర్లు కి 13వ వార్డు టీడీపీ కార్యకర్తలు వార్డు తరుపున హృదయపూర్వక తెలియజేశారు.

## రాజమండ్రి లో శ్రీ కె..వి..ఆర్ ట్రావెల్స్ ఆఫీసు నీ ప్రారంభించిన 1 టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ

**జనసముద్రం న్యూస్, జూన్ 06,**

తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి ఏరియాలో లాలాచెరువు సెంటర్లో ఈరోజు ఉదయం ఈడ్పుగంటి .మనోహర్ చౌదరి ఆధ్వర్యంలో శ్రీ కె.వి.ఆర్ ట్రావెల్స్ ఆఫీస్ ప్రారంభించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ ఆయన మాట్లాడుతూ ఇంకా అనేకమందికి సురక్షితమైన , సుఖవంతమైన ప్రయాణం , చేయించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీ కె.వి.ఆర్ ట్రావెల్స్ ఆఫీస్ స్టాఫ్ డ్రైవర్లు మరియు రాజమండ్రి గోకవరం బస్టాండ్ ప్రైవేట్ ట్రావెల్స్ యూనియన్ సభ్యులు కే పి యం ట్రావెల్స్ ఓనర్ కమల్ , కెవిఆర్ మురళి ట్రావెల్స్ అనిల్ , ఎస్ బి ఎస్ నాని , మైత్రి ట్రావెల్స్ వంశీ , యువరాజ్ , మురళి , మోహన్ , డి ఆర్ పి ట్రావెల్స్ ఓనర్ సాయి తేజ , తదితరులు పాల్గొన్నారు.








## 50 వేల ఓట్లతో ప్రజలు తిరస్కరించిన పేర్ని నానికి మా నాయకుడిని విమర్శించే స్థాయి లేదు : గన్నవరం టీడీపీ నాయకులు

**- గన్నవరం నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేకే పేర్ని నాని చౌకబారు విమర్శలు చేస్తున్నారు**
**- దమ్ముంటే గన్నవరం అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలి : టీడీపీ నేతల సవాల్**
**- టికెట్లు నిర్ణయించేది ప్రజలు, పార్టీ అధిష్ఠానం.. పేర్ని నాని కాదు**
**- ప్రజా తీర్పును గౌరవించకుండా వ్యక్తిగత విమర్శలు చేయడం పేర్ని నాని దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనం**





**గన్నవరం జనసముద్రం న్యూస్**

రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం పోలవరం, అమరావతి, పరిశ్రమలు, ఉద్యోగాల కల్పనపై దృష్టి సారిస్తుంటే వైఎస్సార్‌సీపీ నాయకులు మాత్రం అసత్య ప్రచారాలు, వ్యక్తిగత విమర్శలతో కాలక్షేపం చేస్తున్నారని గన్నవరం టీడీపీ నాయకులు మండిపడ్డారు. ప్రజా తీర్పును అవమానించే వ్యాఖ్యలు కొనసాగిస్తే ప్రజల మధ్యే గట్టి సమాధానం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. గన్నవరం టీడీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర టీడీపీ మాజీ కార్యదర్శి దొంతు చిన్నా, గన్నవరం మండల టీడీపీ అధ్యక్షుడు గుడపాటి తులసి మోహన్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కోసరాజు సాయిరాం, తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు మేడేపల్లి రమ, బీసీ సెల్ అధ్యక్షుడు మోదుగుమూడి సత్యనారాయణ వైఎస్సార్‌సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని నానిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర టీడీపీ మాజీ కార్యదర్శి దొంతు చిన్నా మాట్లాడుతూ.. 50 వేల ఓట్ల భారీ తేడాతో ప్రజలు తిరస్కరించిన నాయకుడికి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం ఆ పార్టీ దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమన్నారు. ప్రజలు చిత్తుగా ఓడించిన వ్యక్తి ఇప్పుడు గన్నవరం అభివృద్ధిపై మాట్లాడటం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు టికెట్ వస్తుందా రాదా అని మాట్లాడే స్థాయి పేర్ని నానికి లేదన్నారు. దమ్ముంటే గన్నవరంలో యార్లగడ్డ వెంకట్రావుపై పోటీ చేసి ప్రజా తీర్పు తీసుకోవాలని సవాల్ విసిరారు. గన్నవరం మండల టీడీపీ అధ్యక్షుడు గుడపాటి తులసి మోహన్ మాట్లాడుతూ.. గన్నవరం నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగ కల్పన అనే మూడు అజెండాలతో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముందుకు వెళ్తుంటే దానిని చూసి వైఎస్సార్‌సీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. 20 వేల ఉద్యోగాల లక్ష్యంతో పరిశ్రమలను తీసుకొస్తున్న నాయకుడిపై నిరాధార విమర్శలు చేయడం దివాళాకోరు రాజకీయమని మండిపడ్డారు. రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కోసరాజు సాయిరాం మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ హయాంలో మూతపడిన అశోక్ లేలాండ్ పరిశ్రమను తిరిగి ప్రారంభించి యువతకు ఉపాధి కల్పించిన ఘనత ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుదేనని చెప్పారు. ఇంటింటికీ వైద్య సేవలు, పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం, గ్రామాల అభివృద్ధి, రోడ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలు ప్రజలకు కనిపిస్తుంటే పేర్ని నాని మాత్రం అసత్య ప్రచారాలతో రాజకీయ ఉనికి కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అభివృద్ధిపై చర్చకు ఎక్కడికైనా రావాలని బహిరంగ సవాల్ విసిరారు. తెలుగు మహిళ అధ్యక్షురాలు మేడేపల్లి రమ మాట్లాడుతూ.. ప్రజా తీర్పుతో ఘోరంగా ఓడిపోయిన నాయకులు అద్దంలో తమ ముఖం చూసుకుని మాట్లాడాలని అన్నారు. గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ సుందరీకరణ నుంచి గ్రామాల్లో మౌలిక వసతుల వరకు జరిగిన అభివృద్ధి ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. అభివృద్ధిని చూడలేక అసత్యాలు ప్రచారం చేయడం వైఎస్సార్‌సీపీ నాయకులకు అలవాటుగా మారిందని విమర్శించారు. బీసీ సెల్ అధ్యక్షుడు మోదుగుమూడి సత్యనారాయణ మాట్లాడుతూ.. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఒక్క రూపాయి అవినీతి మచ్చ లేకుండా ప్రజల కోసం పనిచేస్తున్న నాయకుడని అన్నారు. గన్నవరం ప్రశాంతతను, అభివృద్ధిని చూసి ఓర్వలేక వ్యక్తిగత విమర్శలకు దిగుతున్న పేర్ని నాని ప్రజలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బోడపాటి రవికుమార్, జిల్లా టీడీపీ కార్యదర్శి జొన్నలగడ్డ సుధాకర్, క్లస్టర్ ఇంచార్జి తంగిరాల శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు జాస్తి తాతారావు, కొండపావులూరు పి.ఏ.సి.ఎస్ ఛైర్ పర్సన్ మల్లారెడ్డి కిషోర్, యూనిట్ ఇంచార్జి కంచర్ల సూర్య, తిరువీధి నరేష్ తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛభారత్‌స్వచ్ఛప్రజా తయారీకి ప్రతి ఒక్కరు భాగస్వాములు అవాలి యాగంటి మల్లికార్జున రావు








**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూన్ 06.**

తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గ నాయకులు యాగంటి మల్లికార్జునరావు శనివారం మాచర్ల పట్టణంలో నిర్వహించిన “స్వచ్ఛతా హీ సేవా“ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. ఆయన స్వచ్ఛభారత్‌స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని కేవలం ప్రభుత్వ ప్రయత్నంగా కాకుండా ప్రతి పౌరుని బాధ్యతగా భావించాలని, ప్రతి వ్యక్తి భాగస్వామ్యంగా నిలవాలని కోరారు.

**యాగంటి మాట్లాడుతూ:**

2014లో నరేంద్ర మోదీ ప్రారంభించిన స్వచ్ఛభారత్ భావనను ఆంధ్రప్రదేశ్‌లో చర్చబాబు నాయుడు స్వచ్ఛఆంధ్రగా ముందుకు తెచ్చారని పేర్కొన్నారు.

గత ఐదు సంవత్సరాల్లో పారిశుధ్యం విస్మరించబడినట్లు, చెత్త సేకరణ నిలిపివేయబడటం, డంపింగ్‌యార్డులు నిండిపోవటం, గ్రామప్రాంతాల్లో మురికి పడ్డట్లు సంభూమిచారారు.

అందుకే ప్రజలు విరుచుకుపడాల్సిన పరిస్థితి ఏర్పడినదని విమర్శించారు.

కూటమి ప్రభుత్వ బాధ్యత తీసిన తరువాత 24 నెలల్లోనే మార్పులు వస్తున్నాయని, ప్రతి గ్రామ పంచాయతీకి చెత్త వాహనాలు, డస్ట్బిన్‌లు, కంపోస్ట్ షెడ్లు మంజూరు చేయించినట్లు తెలిపారు.

శుభ్రత అంటే మాత్రమే చెత్త తొలగించడం కాదు; ఇల్లు, వీధి, ఆలోచనలు శుభ్రంగా ఉంచుకోవడం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం,

బహిరంగ మలవిసర్జనను రద్దు చేయడం నిర్వహణ భాగమన్నారు.

అనారోగ్యాల నివారణకు పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమని, దోమల నివారణకు శుభ్రత అవసరమని పేర్కొన్నారు.

**యువతకు పిలుపు:**

మాచర్ల నియోజకవర్గంలోని యువకులు చదువు, ఉద్యోగాలతో పాటు స్వచ్ఛంద సేవలో ఆకర్షితగా ఉండాల్సిన అవసరం ఉందని, ప్రతి ఆదివారం ఒక గంట శ్రమదానం చేసి తమ వార్డులు, గ్రామాలను దత్తత తీసుకోవాలని యాగంటి కోరారు.

కూటమి కార్యకర్తలు తడి–పోడి చెత్త వేరు చేసేందుకు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్నట్లు అన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల పాషా:

మున్సిపాలిటీకార్మికులు నిరంతరం రాత్రిపూటనుండి పనులు చేసి వీధులు, కాలువలు శుభ్రపరిచే ఘనత ఆందుకున్నట్టు చెప్పారు.

కరోనా కాలంలో వీరైన పారిశుద్ధ్య కార్మికులు ఎంతో కష్టపడి సేవలందించి స్థానిక ఆరోగ్య రక్షణలో కీలక పాత్ర పోషించారని, ప్రజలు వారికి గౌరవం ఇవ్వాలి అని హెచ్చరించారు.

ప్రశంసలు మరియు ధన్యవాదాలు:

మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి చేసిన మౌలిక సదుపాయాల ఏర్పాటుకుప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అమృతజల్ పథకం ద్వారా పల్నాడు ప్రాంతానికి 1200 కోట్లు పొందించి మాచర్ల, గురజాల నియోజకవర్గాల గ్రామాల ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీళ్లు అందజేయడానికి చర్యలు తీసుకున్నందుకు అభివృద్ధి ప్రతిపాదకులకు ధన్యవాదాలు తెలిపారు.

ముగింపు:

యాగంటి మల్లికార్జునరావు చివరగా మాచర్ల ప్రజలకు విజ్ఞప్తి చేయగా ఊరు, బడి, ప్రార్థనామందిరాలు, ఆసుపత్రులు వంటి సామాజిక స్థలాలను అందరం కలసి శుభ్రంగా నిలుపుదాం; “స్వచ్ఛ మాచర్ల స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్“ నిర్మిద్దాం అని కోరారు.

కార్యక్రమంలో పాల్గినినవారు: మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమర దుర్గారావు, ప్రధాన కార్యదర్శి బండ్ల శీను, వార్డు అధ్యక్షులు బండ్ల బ్రహ్మంగారు, మాజీ కౌన్సిలర్ చందు గౌడ్, జిల్లా టెలుగుయువత ఉపాధ్యక్షులు పిన్నంశెట్టి కృష్ణ, బృంగ బాబు, స్థానిక కార్యకర్తలు, యువత, మహిళలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు తలగని పాల్గొనడం జరిగింది.

## మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, జూన్ 6 ;**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం–2026 సందర్భంగా కేంద్ర గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ మరియు స్వచ్ఛ భారత్ మిషన్–అర్బన్ 2.0 మార్గదర్శకాల మేరకు మాచర్ల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

ఈ కార్యక్రమంలో భాగంగా నేడు మాచర్ల మున్సిపాలిటీ పరిధిలోని మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ (ఎంఆర్ఎఫ్) కేంద్రాన్ని మున్సిపల్ , వార్డు సభ్యులు మరియు ప్రజాప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ, చెత్త సేకరణ, నాలుగు విధాలుగా చెత్త వేరు చేయడం, ప్లాస్టిక్ వ్యర్థాల పునర్వినియోగం, రీసైక్లింగ్ ప్రక్రియలు మరియు ఎంఆర్ఎఫ్ కేంద్రం పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు.



ఈ కార్యక్రమంలో మాచర్ల మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావుటీడీపీ సీనియర్ నాయకులు యనుముల కేశవరెడ్డి, క్లస్టర్ 3 ఇన్‌చార్జ్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, యూనిట్ ఇన్‌చార్జ్ కొమ్ము సంతోష్ రావు, 71వ బూత్ ఇన్‌చార్జ్ అడివి రాముడు, మున్సిపల్ సిబ్బంది, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# పెట్రోల్, డీజిల్ ధరల మంట.. వామపక్షాల ఆధ్వర్యంలో రాస్తారోకో పిలుపు

## ౭9న ఎమ్మిగనూరులో బారి రాస్తారోకో



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు జూన్ 7**

రోజురోజుకూ పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా వామపక్ష పార్టీలు 9 వ తేది అనగా మంగళవారం రాస్తారోకో నిర్వహించాలని పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల ధరలు, ఇంధన ధరల భారం మోయలేకపోతున్నామని ఆరోపిస్తూ... వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రధాన రహదారులపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించాలని తీర్మానించారు. ఆందోళనలు - దిగ్బంధనం ఎమ్మిగనూరులోని ప్రధాన కూడళ్లలో వామపక్ష శ్రేణులు పెద్ద సంఖ్యలో గుమిగూడిరాస్తారోకోనిర్వహించాలనిపిలుపునిచ్చారు. నాయకుల డిమాండ్లు ఇంధన ధరలను తక్షణమే తగ్గించాలని, కేంద్ర ప్రభుత్వంపై పన్నుల భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచేలా ఉన్న ధరల విధానాన్ని ఉపసంహరించుకోవాలని లేకుంటే ఆందోళనలు మరింత ఉధృతం చేసి రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ రాస్తారోకో పిలుపు కార్యక్రమంలో సీపీఐ నాయకులు పంపన్న గౌడ్ , రంగన్న, సీపీఎం కార్యదర్శులు, ఇతర అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నేడు స్వర్ణాల చెరువు ట్యాంక్ బండ్ వద్ద సామూహిక యోగా

**- ప్రజలందరూ పెద్దఎత్తున పాల్గొనాలి**
**- ప్రతి గ్రామంలో యోగా కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించాలి**
**- సిటిజన్ రిజిస్ట్రేషన్ల సంఖ్య పెంచాలి**
**- జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు**



**నెల్లూరు, జూన్ 6 : జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు నగరంలోని స్వర్ణాల చెరువు ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆలయం ట్యాంక్‌బండ్ వద్ద ఆదివారం ఉదయం 6 గంటలకు సామూహిక యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు తెలిపారు.

యోగాంధ్ర-2026 కార్యక్రమాల నిర్వహణపై శనివారం జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయ్‌కుమార్ అన్ని మండలాల ఎంపీడీవోలు, తహశీల్దార్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21ను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా పెద్దఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నెల్లూరు నగరంలోని స్వర్ణాల చెరువు వద్ద ఆదివారం సామూహిక యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి సంబంధించి నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు.

మానసిక ఆనందానికి, శారీరక ధృఢత్వానికి యోగా ఒక దివ్యౌషధమని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. నగర ప్రజలందరూ ఈ సామూహిక యోగా కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని యోగాపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు యోగా ప్రదర్శనలు, యోగా పోటీలు నిర్వహించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు పరిధిలోని సిబ్బంది యోగాంధ్ర వెబ్‌సైట్‌లో సిటిజన్ రిజిస్ట్రేషన్లను నమోదు చేయాలని సూచించారు.

అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోని అధికారులు, సిబ్బంది తమ పేర్లను యోగాంధ్ర వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. యోగా గురువులు, మాస్టర్ ట్రైనర్ల ఎంపికను పూర్తిస్థాయిలో చేపట్టాలనిఆయుష్‌శాఖ అధికారులను ఆదేశించారు. ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం వరకు యోగాంధ్ర కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించి ప్రజలకు యోగాను మరింత చేరువ చేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

# మునికూడలి ఘాట్‌ను జాతీయ స్థాయి మోడల్ పుష్కర్ ఘాట్‌గా తీర్చిదిద్దాలి: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూన్ 06/ జనసముద్రం న్యూస్ :**




రాబోయే పుష్కరాల నేపథ్యంలో మునికూడలి గ్రామాన్ని 'జీరో లిక్విడ్ డిశ్చార్జ్' విధానంతో, జాతీయ స్థాయి ఆదర్శ గ్రామీణ పుష్కర్ ఘాట్‌గా, ఆధ్యాత్మికపర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశించారు. శనివారం అమరావతి నుంచి నిర్వహించిన జూమ్ సమీక్షా సమావేశంలో పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జేసీ మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనాలతో కలిసి ఆయన ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ మునికూడలి అభివృద్ధిని కేవలం పుష్కర ఘాట్‌కే పరిమితం చేయకుండా ఆధ్యాత్మిక, పర్యావరణ పరిరక్షణ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

"మ్యాజిక్ డ్రెయిన్" విధానం ద్వారా గోదావరి నదిలోకి మురుగునీరు చేరకుండా ఏకీకృత ప్రణాళికను రూపొందించాలని సూచించారు. మునికూడలిలోని సోమేశ్వర స్వామి, వేణుగోపాల స్వామి ఆలయాల విశిష్టతను ప్రతిబింబిస్తూ ధ్యాన మందిరం, విశ్రాంతి వసతులు, హారతి వేదికలను సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉత్తరాంధ్ర, ఏజెన్సీ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం పార్కింగ్, హోల్డింగ్ ఏరియాలను గుర్తించామన్నారు. కోర్ బాత్ ఏరియాలో 4 అడుగుల నీరు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలోని 450 కుటుంబాలకు తాగునీరు, మరుగుదొడ్డి సదుపాయాలపై సర్వే చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్, దేవాదాయ, ఇరిగేషన్ తదితర శాఖలు సమన్వయంతో బుధవారం నాటికి పూర్తి కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలన్నారు. ఈ నెల 18 నుండి 20 మధ్య డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మునికూడలిలో పర్యటించనున్న నేపథ్యంలో, అప్పటికి పూర్తి విజువల్ డాక్యుమెంటేషన్‌తో సిద్ధంగా ఉండాలని పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణ తేజ్ అధికారులను కోరారు. కార్పొరేట్ నిధుల సమీకరణ ద్వారా ఈ ప్రాంతాన్ని భవిష్యత్తులో అద్భుత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారిని శాంతమణి, ఎమ్మార్వో అంకం శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో కెవివివిఎస్ మూర్తి, డీఎస్పీ జీవన, సీఐ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# "దున్నేవాడిదే భూమి" నినాదాన్ని సాకారం చేసిన ప్రజానాయకుడు చంద్ర

**- చంద్ర స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలి: సీపీఐ**
**- సామాజిక న్యాయ సాధనకు చంద్ర ఆశయాలే మార్గదర్శకం**
**- చంద్ర రాజేశ్వరరావు 112వ జయంతి సందర్భంగా ఘన నివాళులు**




**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, పల్నాడు జిల్లా, జూన్ 6 :**

చంద్ర రాజేశ్వరరావు ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకాలని, యువత ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సామాజిక న్యాయం, ప్రజా హక్కుల సాధన కోసం కృషి చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహంకాళి సుబ్బారావు, పిలుపునిచ్చారు. భూ పోరాట యోధుడు, తెలంగాణ సాయుధ పోరాట నాయకుడు, భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు 112వ జయంతి సందర్భంగా శనివారం నరసరావుపేట పట్టణంలోని అవ్వారి భవన్నారాయణ భవన్ నందు సీపీఐ కార్యాలయంలో చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ.. పేదల హక్కులు, భూమిలేని రైతుల సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన మహానేత చంద్ర రాజేశ్వరరావు అని కొనియాడారు. "దున్నేవాడిదే భూమి" అనే నినాదంతో లక్షలాది ఎకరాల భూమిని పేదలకు అందించేందుకు ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా 28 సంవత్సరాలపాటు సేవలందించి పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన రాజేశ్వరరావు సామ్రాజ్యవాద వ్యతిరేక,శాంతి ఉద్యమాలకు నాయకత్వం వహించారని తెలిపారు. ఆయన సేవలకు గుర్తింపుగా "ఆర్డర్ ఆఫ్ లెనిన్" సహా పలు అంతర్జాతీయ పురస్కారాలు లభించాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతు వ్యతిరేక విధానాలనుకేంద్రప్రభుత్వంఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. చంద్ర రాజేశ్వరరావు ఆశయాలు నేటికీ సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని, వాటి సాధన కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు...దేశంలో పెరుగుతున్న ధరలు, రైతు వ్యతిరేక విధానాలు, ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని, పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 9వ




తేదీన నరసరావుపేట పట్టణంలో రాస్తారోకో జరిగే కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీను నాయక్, ఎఐటియుసి సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్ చిన్న జాన్ సైదా, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏరియా కార్యదర్శి చేపూరి నాగేశ్వరరావు, గిరిజన సమాఖ్య నాయకులు కొయ్య శీను, రాంబాబు నాయక్, సిపిఐ నాయకులు దుర్గి బ్రహ్మయ్య, ఎస్ శాంసన్, అబ్రహాం, ముప్పాళ్ల గురుస్వామి, గుందా మరియ బాబు, చందు, సూర్య, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# వీఓఏల సమీక్షా సమావేశం






**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూన్ 06/ జనసముద్రం న్యూస్ :**

మండల సమాఖ్య స్త్రీ శక్తి భవనంలో గ్రామ సంఘం సహాయకుల సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు కందికట్ల అరుణకుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సమావేశానికి హాజరైన డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఫైనాన్స్) మాట్లాడుతూ 'మన డబ్బులు మన లెక్కలు' కార్యక్రమంపై సంఘ సభ్యులందరికీ అవగాహన కల్పించాలన్నారు. పొదుపు, రుణాలు, ఇతర ఆర్థిక లావాదేవీల వివరాలను సభ్యులు తమ మొబైల్ ఫోన్ల ద్వారానే తెలుసుకునేలా చూడాలని, అలాగే వార్షిక రుణ జీవనోపాధుల ప్రణాళికను 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా గ్రామ సంఘాల ఆర్థిక లావాదేవీలను అధికారులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ సూరమ్మ, సీసీలు వెంకటలక్ష్మి, హరిబాబు, ధారాలక్ష్మి మరియు గ్రామ సంఘ సహాయకులు పాల్గొన్నారు.

# కలవల పూర్ణచంద్రరావు ధర్మపత్ని సరోజిని పెళ్లి రోజు సందర్భంగా.

**- అన్న ప్రసాద భోజనాలు పంపిణీ కార్యక్రమం**
**- శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో**





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి, జూన్ 6;**

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో ఈ శనివారం దాతలుగా కలవల పూర్ణచంద్రరావు ధర్మపత్ని సరోజిని పెళ్లి రోజు సందర్భంగా అన్నప్రసాద భోజనాలకు సహకరించిన వారు వారి కుమారులు కలవల వెంకటేష్ ధర్మపత్ని అమృత, కలవల కార్తీక్ ధర్మపత్ని శ్రావ్య మనవళ్లు నియాన్స్, ఆయాన్ష్, మనవరాళ్లు మహతి, రుధిర మరియు కుటుంబ సభ్యులు సహకారం అందించారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు పల్లా పద్మ, చిన్ని అనంతలక్ష్మి, సూరే ధనలక్ష్మి, సముద్రాల పద్మ, ఊటుకూరి వాణి, ఆతుకూరి అంజిని, వెలుగూరి అరుణ, సువర్ణ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# దొండపాటి స్వామిదాసు కు నివాళులు అర్పించిన వెల్వడం వైఎస్ఆర్సీపీ నాయకులు తోట తిరుపతిరావు.



**మైలవరం ,జూన్ 6 : జనసముద్రం ప్రతినిధి : (జి అశోక్)**

మైలవరం మండలం వెల్వడం గ్రామంలో దొండపాటి స్వామిదాసు అనారోగ్యం కారణంగా మరణించారు ఈ విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట తిరుపతిరావు దొండపాటి స్వామిదాసు కు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మట్టి ఖర్చుల నిమిత్తం కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు.

ఈ కార్యక్రమంలో సందిపాము నాగేశ్వరరావు ప్రత్తిపాటి బాల నాగమ్మ ,తొమ్మండ్రు అబ్రహం ,కోట సుందరరావు ,ప్రత్తిపాటి శ్రీను ,ప్రత్తిపాటి వెంకటరత్నం ,ప్రత్తిపాటి దాసు ,వంగూరి యోహాను నల్లమోతు బాబ్జీ ,మొండితోక భాస్కర్ మణికొండ దేవా ,దొండపాటి యిర్మీయా ,బండ్రపల్లి వెంకటేశ్వరరావు ,దొండపాటి మహేష్ పొదిలి చంటి ప్రత్తిపాటి అర్జునరావు ప్రత్తిపాటి శ్రీను ప్రత్తిపాటి నాగేశ్వరరావు ,ప్రత్తిపాటి అబ్రహాం ,ప్రత్తిపాటి కొత్త రామయ్య మల్లాది గిరి ,ప్రత్తిపాటి నాని పచ్చిగోళ్ళ జాషువా ముదునూరు చింటు ,ప్రత్తిపాటి సూరిబాబు,తొమ్మండ్రురాజేష్,బండ్రపల్లి రమేష్ ,ఆలూరి కల్యాణ్ పాల్గొని నివాళులర్పించారు

# మైలవరం లో కోయసుధ ఆధ్వర్యంలో ముగిసిన గ్రంథాలయ వేసవి శిక్షణ శిబిరం.



**మైలవరం, జూన్ 6 : జనసముద్రం ప్రతినిధి : (జి అశోక్)**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరం లోని స్థానిక గ్రంథాలయంలోకృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ది. 06.06.2026న ద్వితీయ శ్రేణి శాఖా గ్రంథాలయం మైలవరం నందు వేసవి శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసింది. ముగింపు సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన యార్లగడ్డ నరసింహారావు ( సబ్ రిజిస్టర్ ) డాక్టర్ , డాక్టర్ కె.కృష్ణ చైతన్య (కృష్ణాడెంటల్ ),గ్రంథాలయం అధ్యక్షురాలు కోయసుధ,గౌరవ అధ్యక్షులు జడ్.నాగిరెడ్డి, ఎల్ బి ఆర్ సి గ్రంథపాలకుడు డా.. టీ సాంబశివరావు , విశ్రాంతి ప్రధానోపాధ్యాయులుటీ.సురేష్ బాబు , వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. నరసింహారావు విద్యార్థులను ఉద్దేశించి కొన్ని ముఖ్యమైన సందేశాలు ఇవ్వడం జరిగింది.వారు మట్లాడుతూ విద్యార్థులందరూగ్రంథాలయాలనుఉపయోగించుకోవాలని, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు సృజనాత్మకత,చారిత్రకఆధారాలు,సంస్కృతి,కళలు,సాహిత్యం,మొదలుఅంశాలగురించిక్షుణ్ణంగా గ్రంథాలయాలకు వచ్చి తెలుసుకోవచ్చని అన్నారు. ప్రతి విద్యార్థికి ఒక పుస్తకం, ప్రతి పుస్తకానికి ఒక విద్యార్థి ఉంటాడని అన్నారు.తదుపరి వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంస పత్రాలు మరియు బహుమతి ప్రధానం చేయడమైనది.

ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు,తల్లిదండ్రులు, పాఠకులు మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్తాఫ్ బాబా ఆధ్వర్యంలో విజయవాడలో త్వరలో భారీ 'రాష్ట్ర స్థాయి సూఫీ కాన్ఫరెన్స్.



**కొండపల్లి జూన్ 6:**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం కొండపల్లిలో అల్తాఫ్ బాబా మాట్లాడుతూ5,000 మంది ఫకీర్లతో బహిరంగ మహాసభ నిర్వహణకు పెనుగొండ దర్గాలో ఏకగ్రీవ తీర్మానం

ప్రత్యేక ఆకర్షణగా ఇరాన్, ఇరాక్ దేశాల నుండి రానున్న ప్రముఖ అంతర్జాతీయ సూఫీ మత గురువులు అమరావతి:

విజయవాడ నగరంలో త్వరలోనే రాష్ట్ర స్థాయి భారీ సూఫీ కాన్ఫరెన్స్ మరియు బహిరంగ మహాసభను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర సూఫీ మత పెద్దలు ప్రకటించారు.

శ్రీసత్యసాయి జిల్లా, పెనుగొండ నియోజకవర్గంలోని పవిత్ర హజరత్ సయ్యద్ బాబా ఫక్రుద్దీన్ రహ్మతుల్లాహి అలైహి దర్గా షరీఫ్‌లో రాష్ట్రంలోని ప్రముఖ సూఫీ మత పెద్దలు, సజ్జాదా నషీన్‌లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు సూఫీ తాజ్ బాబా. ఆధ్వర్యంలో. మషాయిఖ్‌లు, పీఠాధిపతులు, ముతవల్లీలు మరియు మురీదుల ఉన్నత స్థాయి సమావేశం ఘనంగా జరిగింది.

ఈసమావేశంలో విజయవాడ మహాసభ నిర్వహణకు సంబంధించిన తీర్మానాన్ని ప్రతినిధులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఈ మహాసభ యొక్క ముఖ్యాంశాలుఅంతర్జాతీయ ప్రతినిధుల రాక:లిలి ఈ మహాసభకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువస్తూ, విదేశాలైన ఇరాన్ మరియు ఇరాక్ దేశాల నుండి ప్రముఖ సూఫీ మత గురువులు, అంతర్జాతీయ ఆధ్యాత్మిక వేత్తలు ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారు.

5,000 మంది ఫకీర్ల భాగస్వామ్యం:లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నలుమూలల నుండి సుమారు 5,000 మంది ఫకీర్లు, జలాలీ ఫుక్రాలు, రిఫాయిలు, ముర్షిద్‌లు, బాన్వాలు, ఖలందరీలు ఈ మహాసభకు తరలిరానున్నారు.

మహాసభ ముఖ్య లక్ష్యం:లి సూఫీ సంప్రదాయాల పరిరక్షణ, మానవతా విలువల ప్రచారం, సర్వమత సౌహార్ద్రం (మత సామరస్యం) మరియు ఆధ్యాత్మిక చైతన్య విస్తరణే ధ్యేయంగా ఈ మహాసభ సాగనుంది.

సమగ్ర కార్యాచరణ ప్రణాళిక:లి మహాసభ విజయవంతం కోసం త్వరలోనే రాష్ట్ర కార్యవర్గాన్ని, అనంతరం జిల్లా స్థాయి కార్యవర్గాలను ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలోని అన్ని దర్గాల గురువులు, సజ్జాదా నషీన్‌లు మరియు మత పెద్దలతో సంప్రదింపులు జరిపి పూర్తి కార్యాచరణను రూపొందిస్తారు.

పెనుగొండ దర్గాలో జరిగిన ఈ ఉన్నత స్థాయి సమావేశానికి జాంపని అతా ముహమ్మద్ నిజాముద్దీన్ షా తాజ్ ఖాదరీ (హజరత్ తాజ్ బాబా) అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముతవల్లీల సంఘం అధ్యక్షులు కె.ఎం. షకీల్ షఫీ , ప్రధాన కార్యదర్శి ఉబేదుల్లా సాహెబ్ గారు, తెనాలి ప్రాంత సూఫీ పెద్దలు మరియు రాష్ట్రంలోని వివిధ దర్గాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రకటన జారీ చేయువారు
సూఫీ అల్తాఫ్ అలీ రజా బాబా
సూఫీ అతా నిజాముద్దీన్ బాబా
సూఫీ కాన్ఫరెన్స్ నిర్వహణ కమిటీ.

## 7న ఒంటిమిట్ట లో యోగాంధ్ర-2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..!

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ , జూన్ 06:**

ఈ నెల 7వ తేదీన ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం ప్రాంగణంలో.. నిర్వహించే "యోగాంధ్ర -2026" కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని.. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు.

రెండు వారాల పాటు "యోగాంధ్ర- 2026"పై నిర్వహించే వివిధ కార్యక్రమాల నిర్వహణపై.. శనివారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సంబందిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. 12వ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం.. పర్యాటక / ప్రసిద్ధ ప్రదేశాలలో యోగ ప్రదర్శనల కార్యక్రమాల నిర్వహణలో భాగంగా ఈ నెల 7వ తేదీన ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం ప్రాంగణంలో.. యోగాంధ్ర-2026 ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు విరివిగా పాల్గొనేలా ప్రజల్లో అధికారులు ప్రజలను ప్రోత్సహించాలన్నారు.

ఈనెల 7వ తేదీ నుండి 21వ తేదీ వరకు "యోగాంధ్ర- 2026" పక్షోత్సవాల్లో నిర్వహించే అన్ని కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలన్నారు. ముఖ్యమైన పర్యాటక కేంద్రాలను గుర్తించి అక్కడ యోగ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు.

యోగా శిక్షణ కోసం జిల్లాలోని ప్రజలందరూ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు. జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని..

కోటి మందితో యోగాసనాలు వేయించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం రూపుదిద్దుకుందన్నారు..




## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



**జనసముద్రం న్యూస్ , జూన్ 6 పుల్లల చెరువు.**

మండలం లో చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అంగన్వాడీ కార్యకర్త కె జయమ్మ అన్నారు. మండలంలోని నాయుడుపాలెం స్వర్ణ గ్రామం పరిధిలోగల మూడు అంగనవాడి సెంటర్లకు సంబంధించి 12 - 18 సంవత్సరాల వయసు కలిగిన కిషోరి బాలికలకు శనివారం నాడు వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్త జయమ్మ మాట్లాడుతూ కౌమార దశ క్లిష్టమైన దశ అని, ఈ వయసులోనే చెడు వ్యసనాలకు బానిస అయ్యే ప్రమాదం ఉందని, జాగ్రత్తగా ఉండాలని ఆమె హెచ్చరించారు. పొగాకు ఉత్పత్తులు, మద్యం, డ్రగ్స్ వంటివి సేవించరాదని అన్నారు. కీలకమైన ఈ దశలో చెడు వ్యసనాలకు బానిస కాకుండా జాగ్రత్తగా ఉంటూ తమ తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు టి కాశమ్మ, ఎం ప్రసన్న, ఎం ఎల్ హెచ్ పి భవాని, ఆశ వర్కర్ ఎం వెంకటమ్మ, మరియు సర్ఫ్ స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ కె ధర్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం వెబ్సైట్ ప్రాబ్లం లేకుండా చూడాలని శివారెడ్డి విజ్ఞప్తి



**నవులూరి శివారెడ్డి,**
**అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్.**

**జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, జూన్ 6 ;**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలలో ఉపాధి హామీ పథకం ఒకటి. అయితే ఇటీవల కాలంలో ఈ పథకం వెబ్సైట్ లో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయని, వాటిని సరి చేయాల్సిన అవసరం ప్రభుత్వం పై ఉన్నదని అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నవులూరి శివారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇటీవల పుణ్యక్షేత్రాలకు వెళ్లి స్వామి వారికి తలనీలాలు సమర్పించి వచ్చిన వ్యక్తి తలపై వెంట్రుకలు లేకపోవడం వల్ల ఆ వ్యక్తి ఉపాధి హామీ పనికి వెళ్ళినా వెబ్సైట్ లో ఓకె కావటం లేదని తమ దృష్టికి వచ్చిందని, అలాగే రెంటచింతల మండలంలోని రెంటాల గ్రామంలో వ్యక్తి కి చెమట పోసినా వెబ్సైట్ లో హాజరు నమోదు కాలేదని, ముఖానికి పౌడర్ అప్లై చేసుకొంటే అప్పుడు వెబ్సైట్ లో ఓకె అయిందని ఇలా కొన్ని చోట్ల ఇలాంటి సంఘటనలు పునరావృతం కావడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం ముందు ఈ ప్రాబ్లం లేకుండా చూడాలని శివారెడ్డి కోరారు.

## నరసాపురాన్ని క్లీన్ స్వీప్ చేసిన ప్రముఖులు











**నరసాపురం జూన్ 06 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం పట్టణంలోని రైతు బజార్ వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర" లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారీ పారిశుధ్య కార్యక్రమం "ఆపరేషన్ క్లీన్ స్వీప్" నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొని పారిశుధ్య కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

అనంతరం రామరాజు మీడియాతో మాట్లాడుతూ, "స్వచ్ఛత అనేది ప్రతి పౌరుడి బాధ్యత. పరిశుభ్రమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యానికి, సమాజ అభివృద్ధికి మూలాధారం. ప్రభుత్వం చేపడుతున్న 'స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని ప్రజలందరూ తమ కార్యక్రమంగా భావించి భాగస్వాములు కావాలి. మన ఇల్లు, మన వీధి, మన పట్టణం పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన, అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు.

అలాగే ప్రజల్లో పారిశుధ్యంపై మరింత అవగాహన పెంపొందించి, పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం నాయకులు, అధికారులు, కార్యకర్తలు మరియు ప్రజలతో కలిసి పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేసి స్వచ్ఛత పట్ల తమ నిబద్ధతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, నరసాపురం ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పాలూరి నరసింహారావు బాబ్జీ, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొలచన శ్రీ పద్మ, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు తిరుమాని శశిదేవి, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కోరాడ పాపారావు, నాగిడి రాంబాబు, యలమంచిలి విజయ, మరియు మున్సిపల్ అధికారులు, సిబ్బంది తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram